శ్రాద్ధప్రయోగః

సంకలనకర్త

డా. తిరుమల కృష్ణదేశికాచార్యులు

శ్రీజయలక్ష్మి పబ్లికేషన్స్

ప్లాట్ నం: 97 & 98 c, వెస్టర్న్ హిల్స్, జలవాయు విహార్
రోడ్, కూకట్ పల్లి, హైదరాబాదు - 500072

శ్రాద్ధప్రయోగః
ప్రథమముద్రణ - 2005, ప్రతులు : 500
మూల్యము - 60 రూపాయలు
సర్వస్వామ్యములు గ్రంథకర్తవి

ప్రకాశకులు
శ్రీజయలక్ష్మి పబ్లికేషన్స్
ప్లాట్ నం: 97 & 98 c, వెస్టర్న్ హిల్స్
జలవాయు విహార్ రోడ్, Opp. KPHB
కూకట్ పల్లి, హైదరాబాదు- 500072

డిస్ట్రిబ్యూటర్స్
శ్రీగోపాల్ పబ్లికేషన్స్
3-3-860, ఆర్యసమాజ్ ఎదురు సందులో,
కాచిగూడ, హైదరాబాదు - 500029
ఫోన్స్: 24658101, 55830529

ముద్రణ
శ్రీకళాంజలి గ్రాఫిక్స్
విఠల్ వాడి, హైదరాబాదు - 500029
ఫోన్స్: 23224831

మున్నుడి

విష్ణుం శివం వా భజతాం, గురోః పిత్రోశ్చ సేవినాం,
గోవైష్ణవ మహాశైవ తులసీ సేవినామపి,
నస్యాత్కలికృతో దోషః కాశ్యాం నివసతామపి,
కలౌ గురూణాం భజన మీశభక్త్యధికం స్మృతమ్॥

"విష్ణువును గాని శివుని గాని పూజించువారికి, గురువులను, పితరులను సేవించువారికి. విష్ణు భక్తులను, శివభక్తులను, గోవును, తులసిని ఆరాధించువారికి, కాశీలో (భక్తిప్రపత్తులతో) నివ సించువారికిని కలిపాపములంటవు. కలియుగమునందు గురువులందును, దేవునియందును భక్తి అధికముగా నుండవలెను" - అని పై శ్లోకమున కర్థము. చిట్టచివరి గురుశబ్దమునకు, విద్యా దాతలగు గురువులే కాక, తల్లిదండ్రులును - అని యర్థము. ఈ తల్లిదండ్రుల సేవ వారు జీవించి యున్నప్పుడే కాక, వారి మరణానంతరము గూడ వారికి శ్రద్ధాభక్తులతో దహనసంస్కారాదు లను చేయుటద్వారా, ప్రత్యాబ్దికశ్రాద్ధమును, పితృతర్పణాదులను సకాలములో శ్రద్ధాభక్తులతో సల్పుటవల్ల ఆచరింపవలెనని దీనికి విశేషార్థము. ఈ శ్రాద్ధవిధానములు, తర్పణవిధానములు ఆయా వేదశాఖలకు చెందిన గృహ్యసూత్రకారులచేత నిర్దిష్టములై యాచరింపబడుచున్నవి. ఈ గ్రంథములో నేను కృష్ణయజుశ్శాఖాధ్యాయులును ఆపస్తంబసూత్రానుయాయులును ఐన శ్రీవైష్ణవుల శ్రాద్ధపద్ధతిని సంకలనము చేసితిని. క్రీ.శ. 19వ శతాబ్దిలో నివసించి, గృహ్యరత్న, ప్రయోగచన్ద్రికా, ప్రయోగదర్పణాద్యనేక ధర్మశాస్త్రగ్రంథములను రచించి వైదికసార్వభౌమ బిరుదాంకితులైన శ్రీవీరరాఘవసూరిగారి ప్రయోగదర్పణవిధానము ననుసరించి ఈ గ్రంథము సంకలనము చేయబడినది. ఈ ప్రయోగదర్పణములోని ప్రయోగమునందలి మంత్రముల నన్నిటిని పూర్తిగా నొసగి, అక్కడక్కడ కన్నడభాషలో ప్రయోగమున కర్థము గూడ నొసగి, బెంగుళూరునందలి వైష్ణవసభాకార్యదర్శులైన శ్రీమాన్ స.మా.కృష్ణమాచార్యులు "శ్రాద్ధ ప్రయోగ"మను గ్రంథమును కన్నడములో ప్రచురించిరి. నా యీ సంకలనము ప్రధానముగా వారి గ్రంథమునే అనుసరించినది. అదియే కాక, మా దగ్గరి బంధువులు కీర్తిశేషులు శ్రీమాన్ తిరుమల జినకుంట రామాచార్యులు సంకలనము చేసికొనియుండిన "శ్రాద్ధప్రయోగము" కూడ నాకుపయుక్తమైనది. నేనిందు సంకల్ప,పార్వణ,ఆమశ్రాద్ధవిధానములనే కాక దర్శాది తర్పణవిధానమునుకూడ నిచ్చినాను. సర్వత్ర సంస్కృతప్రయోగమునకు తెల్గులో సమగ్ర

వివరణము వ్రాసినాను. మంత్రములు వచ్చినను సంస్కృతభాషాజ్ఞానము కొరవడుటచే శ్రాద్ధ కర్మ నాచరింపలేనివారి కిది మిక్కిలి ఉపయోగకరముగా నుండగలదు. మంత్రములు వచ్చి సంస్కృతప్రయోగార్థము పూర్తిగా నవగాహన కాకున్నను గొఱ్ఱెదాటుగా శ్రాద్ధకర్మను జరి పించుచున్న వారికిని ఇది ఉపయోగపడగలదు. వీరేకాక కేవలము ప్రయోగమును తెలిసికొను నాసక్తి గల పామరులకును ఇది ఉపయోగపడగలదని నా ఆశయము. రానురాను సంస్కృత జ్ఞానము సన్నగిలుచున్న ఈ కాలములో నిట్టి వివరణము ఆవశ్యకమగుచున్నదనుటలో సందియము లేదని చెప్పవచ్చును. ఈ ప్రయోగము శ్రీవైష్ణవపద్ధతి ననుసరించినను, ఇతర శాఖలవారికిని ఇది సమాచరణీయము, సమాదరణీయము కాగలదని నా విశ్వాసము.

"యన్నామ్నాతం స్వశాఖాయాం పరోక్తమవిరోధి చ।

విద్వద్భిస్తదనుష్ఠేయ మగ్నిహోత్రాదికర్మవత్॥"

అనగా "స్వశాఖలో అనుక్తమగు విషయమేదేని అన్యశాఖోక్తమైయున్నచో, అవిరుద్ధమగునంత వఱకు దానిని అన్యశాఖలనుండి స్వీకరించి ఆచరింపవచ్చును"-అను శాస్త్రవచనములున్నందు వలన ఈ గ్రంథమునందలి విషయములు అన్యశాఖీయులకును ఉపయుక్తము కాగలవని నా నమ్మకము. శ్రాద్ధకర్మ నాచరించువారల కీ సంకలనము స్వతంత్రగ్రంథముగా నుపయుక్త మైనను, నేను సంకలనము చేసిన ఇతరగ్రంథము "అపరప్రయోగచన్ద్రిక" కిది అనుబంధమని చదువరులు గ్రహింపవలెను.

ఇంతకు శ్రాద్ధమన నేమి? ఇది ఎందుకు పెట్టవలెను? దీనివల్ల తండులనష్టము దక్క ఫలిత మేమి? అను కుతర్కము కొందఱిలో నేడు ప్రబలినది. ప్రపంచములోని అన్ని సంస్కృతులును గతాసువులైన పితరులను, ముఖ్యముగా వారి మరణదివసమందు గౌరవాదరములతో నారా ధించుట పరిపాటిగా వచ్చుచున్నది. ఈజిప్టుదేశములో ఇప్పటికి 4, 5 వేల సంవత్సరముల క్రిందట గతాసువులైన పితరుల దేహములకు రసలేపనము చేసి వారి దేహములను తరతరము లకు ఖిలముగాకుండ నుంచుకొను పద్ధతి యుండెడిది. క్రైస్తవులు, ముస్లిములు, యూదులు తమ వంశస్థుల ఖననదేశములను పవిత్రముగా నెంచుట, వారి మరణదివసములం దాప్రదేశము లందు పుష్పగుచ్ఛములనుంచి భక్తితో మోకరిల్లిట జరుగుచున్నది. అట్లే భారతీయుల కాలంబ మైన ఆర్యసంస్కృతిలో గతించిన మూడుతరముల వారిని సదాచారసంపన్నులైన బ్రాహ్మ ణుల రూపమున నావాహన చేసి, వారిని ఇష్టాన్నదక్షిణలతో సంతృప్తుల జేసి ప్రత్యాబ్దిక శ్రాద్ధము నాచరించుట వేలయేండ్లనుండి వచ్చుచున్న సదాచారము. ఆదికావ్యమైన రామా

యణములో శ్రీరాములవారు చేసిన శ్రాద్ధప్రసక్తి యున్నది. శ్రద్ధతో చేయు పితరుల పూజకే శ్రాద్ధ మని పేరు. ఇట్లు వేర్వేరు సంస్కృతులు వేర్వేరు విధములుగా పితృపూజనము సల్పుచున్నవి. ప్రతిసంస్కృతికిని నిత్యనైమిత్తికకర్మ లాచరించుటలో వేర్వేరు పద్ధతులున్నవి. ఉదాహరణకు వివాహముయొక్క ఆశయప్రయోజనము లొకటియే యైనను, మన వివాహపద్ధతి క్రైస్తవుల వివాహపద్ధతికంటె భిన్నముగా నున్నది. మనపద్ధతికంటె క్రైస్తవులపద్ధతి సులభముగా నున్న దని దానిని మనము వివాహములకు పాటించుట లేదుగదా! అట్లే పితృకర్మవిధానము గూడ. ఈ విధానములందలి విభేదమే ఒక సంస్కృతిని మఱొక దానినుండి వేఱు చేయుచున్నది. అందుచేత మంత్రద్రష్టలైన బోధాయన, ఆపస్తంబ, ఆశ్వలాయనాది మహర్షులచే నిర్దేశింపబడిన నిత్యనైమిత్తిక, పైతృకకర్మలను వారు విధించిన గృహ్యసూత్రానుసారముగా నిర్వర్తించుట సనాతనధర్మానుయాయులైన సకలభారతీయులకు కర్తవ్యమైయున్నది. అందుచేత తమ పితరులకు శ్రద్ధతో నాచరించు నారాధనము శ్రాద్ధము - అని శ్రాద్ధకర్మ వెనుక నున్న మహత్త్వ మును అవగాహన చేసుకొన్న వారీ కర్మను "తండులనష్టము"గా భావింపరు. ఇట్టి అవగాహన గల వారికిని, ఇట్టి అవగాహన నలవఱచుకొనుటయం దాసక్తియున్నవారికిని ఈ గ్రంథ ముద్దే శింపబడినది. ఈకర్మను సక్రమముగా, యథాశాస్త్రముగా నాచరించుటకు కొంతగానైనా ఈ గ్రంథము తోడ్పడిన నా యత్నము కృతార్థమైనట్లుగా నేను భావింతును. ఈ గ్రంథములోని సంస్కృతప్రయోగమునకు తెలుగులో నేనొసగిన వివరణమునందేమైన లోపములున్నచో దానిని సహృదయులు తెలియజేసిన మలిముద్రణలో సరిదిద్దుకొందునని విన్నవించుకొను చున్నాను.

ఇట్లు బుధజనవిధేయుడు

తిరుమల కృష్ణదేశికాచార్యులు.

విన్నిపెగ్, తారణసంవత్సర శ్రీరామనవమి

విషయసూచికా

విషయః	*పుటసంఖ్యా*
శ్రాద్ధనియమాః	1-3
సంకల్పశ్రాద్ధమ్	4-38
సంకల్పః	5-6
విశ్వేదేవానాం వరణమ్, పిత్రాదీనాం వరణమ్, విష్ణోర్వరణమ్	6-8
పాద్యస్థానార్చనమ్, పాదప్రక్షాళనమ్	8-12
భుక్తిస్థలావోక్షణమ్	12-12
విశ్వేదేవార్చనమ్, పిత్రర్చనమ్, విష్ణ్వర్చనమ్	13-20
రక్షోఘ్నమంత్రః	19-20
అన్నాభిమర్శనమ్, భుగ్నౌ సమిష్టిదానాని	22-27
పరిషేచనమ్, ప్రాణాహుతయః	28-30
అన్నసూక్తమ్, ప్రకిరక్రమః	30-32
తామ్బూలప్రదానమ్, విసర్జనమ్	32-38
పార్వణశ్రాద్ధమ్	39-103
విచ్ఛిన్నౌపాసనాగ్నిసన్ధానమ్	39-51
విశ్వేదేవానాం వరణమ్, పిత్రాదీనాం వరణమ్, విష్ణోర్వరణమ్	53-55
అగ్నిముఖమ్ (షట్పాత్రప్రయోగః)	56-72
పాద్యస్థానార్చనమ్, పాదప్రక్షాళనమ్	72-74
భుక్తిస్థలావోక్షణమ్	76
విశ్వేదేవార్చనమ్, పిత్రర్చనమ్, విష్ణ్వర్చనమ్	77-80
అన్నాభిమర్శనమ్, భుగ్నౌ సమిష్టిదానాని	80-86
పరిషేచనమ్, ప్రాణాహుతయః	87-89
ప్రకిరక్రమః,వికిరక్రమః,తామ్బూలప్రదానమ్,విసర్జనమ్	90-94
స్వధానినయనమ్, పిణ్డప్రదానమ్, ఆత్మసమారోపణమ్	95-103
ఆమశ్రాద్ధమ్	104-105
పితృతర్పణమ్	106-118

శ్రాద్ధప్రయోగః

మరణానంతరము సపిండీకరణశ్రాద్ధము ముగిసిన పిమ్మట కర్త 16 మాసికములను పెట్టవలెను. వీనిలో చిట్టచివరిది ప్రత్యాబ్దికము. ప్రత్యాబ్దికమనగా ప్రతిసంవత్సరమును వ్యక్తియొక్క మృత తిథినాడు వచ్చు శ్రాద్ధము. ఈ శ్రాద్ధమును సంకల్పవిధానముగా గాని, పార్వణవిధానముగా గాని పెట్టవచ్చును. పార్వణశ్రాద్ధములో అగ్నిప్రతిష్ఠాపన, హోమము, మాతాపితృవర్గములకు పిండప్రదానము మున్నగునవన్నియు ఉండుటచే నిది కఠినతరమైనది. ఇది శ్రేష్ఠమైన పద్ధతి. మరణానంతరము వచ్చు మొట్టమెదటి ఆబ్దికమును (ఇదియే ప్రథమాబ్దికము) పార్వణవిధానముగనే పెట్టుట పరిపాటి. ఆపైని వచ్చు నాబ్దికములను వసతి యున్నచో పార్వణవిధానముగ, లేకున్నచో సంకల్పవిధానముగా పెట్టవచ్చును.

ఆవాహనార్ఘ్యదానే చ, అగ్నౌకరణమేవ చ।
పిణ్డస్వధానినయనే సంకల్పే పంచ వర్జయేత్॥
అంగాని పితృయజ్ఞస్య యదా కర్తుం నశక్నుయాత్।
సంకల్పశ్రాద్ధమేవాసౌ కుర్యాదర్ఘ్యాదివర్జితమ్॥

అనగా, సంకల్పశ్రాద్ధములో భుగ్నాదులపై పిత్రాదుల నావాహనము చేయుట, అర్ఘ్యప్రదానము, అగ్నౌకరణము (హోమము), పిణ్డప్రదానము, స్వధానినయనము - ఈ 5 అంగములు లేవు. ఇవన్నియు గల పార్వణశ్రాద్ధమును పెట్ట నశక్తులైనవారు ఇవి లేని సంకల్పశ్రాద్ధమును పెట్టవలెను - అని దీని అర్థము . అందుచే నీగ్రంథములో ముందుగా సంకల్పశ్రాద్ధము, తర్వాత పార్వణశ్రాద్ధము, ఆ తర్వాత ఆమశ్రాద్ధము, చివఱకు అమావాస్యా, సంక్రమణములందు చేయవలసిన తిలతర్పణవిధానములు చెప్పబడినవి.

వస్తుతః పార్వణశ్రాద్ధమనగా హోమముతో గూడిన శ్రాద్ధమని అర్థము గాదు. *"పార్వణం త్రిపురుషోద్దేశ్య, మేకోద్దిష్ట మేకోద్దేశ్యమ్"* - అని శాస్త్రవచన మున్నందువలన పిత్రాది మూడు తరముల వ్యక్తుల నుద్దేశించి చేయు శ్రాద్ధమునకు పార్వణమనియు, మరణాది 11వ నాడు కేవలము ప్రేత నుద్దేశించి చేయు శ్రాద్ధమున కేకోద్దిష్టమనియు పేరులు. 12వ నాడు ప్రేతకు పై మూడుతరముల వ్యక్తులను, ప్రేతను ఉద్దేశించి చేయునది సంపిడీకరణశ్రాద్ధము. సపిండీకరణానంతరము పెట్టు మాసికములు, ఆబ్దికములు - సర్వమూ మూడుతరములకు చెందిన ముగ్గురు

వ్యక్తుల నుద్దేశించి చేయుటచే, హోమముతో చేసినను, సంకల్పవిధానముగా చేసినను, ఇవన్నియు పార్వణశ్రాద్ధములే.

శ్రాద్ధబ్రాహ్మణులు:

శ్రాద్ధదినమునకు ముందురోజు కర్త సాయంహోమమును చేసి, తానా రాత్రి భోజనమును మానివేసి, తాను నిమంత్రింపదలచిన విప్రులు భుజించిన పిదప వారిని ఫలానా గోత్రమునకు చెందిన వ్యక్తికి రేపు జరుగబోవు శ్రాద్ధమునకై తాము వేంచేయవలెనని కోరి, వారి అంగీకారమును పొందవలెను. సామాన్యముగా విశ్వేదేవస్థానములో నొకరిని, పిత్రాదిస్థానములో నొకరిని, విష్ణుస్థానములో నొకరిని సదాచారసంపన్నులును, వేదాధ్యయనపరులును ఐన ముగ్గురు బ్రాహ్మణులను నిమంత్రింపవలెను. ఇర్వురే లభ్యమైన, వారిని విశ్వేదేవ, పిత్రాదిస్థానములలో నియమింపవలెను. ఒక్కరే లభ్యమైన, వారిని పిత్రాదిస్థానములో నియమింపవలెను. ద్రవ్యాభావముచేగాని, బ్రాహ్మణాభావముచేతగాని, విశ్వేదేవ, విష్ణుస్థానములందు నిమంత్రణము చేయలేనిచో, పెరుమాండ్ల సన్నిధిలో అలభ్యులైనవారికై భోజనపాత్రలలో అన్నవ్యంజనాదికములను వడ్డించియుంచి, శ్రాద్ధాంతమున వానిని అగ్నిలో పడవేయవలెను, లేదా ఒక బ్రహ్మచారికైనా వాని నీయవలెను. బ్రాహ్మణు లధికముగా లభించినచో, విశ్వేదేవస్థానములో నిద్దరిని, పితృ, పితామహ, ప్రపితామహస్థానములో ముగ్గురిని, విష్ణుస్థానములో నొకరిని నియమింపవచ్చును.

శ్రాద్ధాచరణకాలములు:

"వృద్ధిశ్రాద్ధం ప్రాత,రామశ్రాద్ధం పూర్వాహ్ణే, ఏకోద్దిష్టం మధ్యాహ్నే, పార్వణమపరాహ్ణే" - అనియు, *"పూర్వాహ్ణే దేవానాం, మధ్యన్దినే మనుష్యాణా,మపరాహ్ణే పితౄణామ్"* - అనియు ఉన్నందున, వివాహోపనయనాదికర్మలయం దాచరించు నాందీశ్రాద్ధమును (ఇదియే వృద్ధిశ్రాద్ధము) ప్రొద్దునను, ప్రేతనుద్దేశించి చేయు ఏకోద్దిష్టమును మధ్యాహ్నమందును, పితరుల నుద్దేశించి చేయు (పార్వణ) శ్రాద్ధమును అపరాహ్ణమందునను చేయవలెనని శాస్త్రము. *"ఏకాదశీ వ్రతం చైవ పితుస్సాంవత్సరం దినమ్/ ఋతుకాలశ్చ తత్రాపి శ్రాద్ధకర్మ విధీయతే//"* - అనియు, *"నమృతాహమతిక్రమేత్"*, *"ఋతుకాలేపి శ్రాద్ధం కుర్యాత్"* - అనియు ధర్మశాస్త్రవచనములున్నందువలన, అన్నభోజనము నిషిద్ధమైన ఏకాదశినాడు శ్రాద్ధము వచ్చినను, భార్య రజస్వలగా నున్నపుడు వచ్చినను, శ్రాద్ధము నానాడే పెట్టవలెను. అట్లు ఏకాదశినాడు శ్రాద్ధము పెట్టిన పిదప కర్త పితృశేషము నాఘ్రాణించి, ఏకాదశీ ఉపవాసమును యథావిధిగా నిర్వర్తించి మఱునాడు పారణ చేయవలెనని నిర్ణయసింధువను ధర్మశాస్త్రము చెప్పుచున్నది.

ముఖ్యమైన శ్రాద్ధనియమములు:

శ్రాద్ధదినమున ఇంటి నలికి పాత్రాదులను శుద్ధిచేసి శ్రాద్ధ మారంభింపవలెను. అలికిన తర్వాత ముగ్గులు వేయుటగాని, ఇంటిని తోరణాదులచే నలంకరించుటగాని చేయకూడదు. శ్రాద్ధకర్త శ్రాద్ధదినమునకు ముందటి రాత్రి భోజనము చేయగూడదు; పూర్వదినమున క్షౌరమును చేసి కొనరాదు. శ్రాద్ధకర్తయు, నిమంత్రితబ్రాహ్మణులును పూర్వదినమునుండియు స్త్రీసంగమును, అనృతభాషణమును, క్రోధమును, పరుషభాషలను వర్జించి ప్రసన్నులై యుండవలెను. శ్రాద్ధము నందు పిండప్రదానము ముగియునంతవఱకు కర్తయు, అతని కుటుంబీకులును నిరాహారులై యుండవలెను. అల్పవయస్కులైన పిల్లలకు మఱొక యింటిలో అన్నము పెట్టించవచ్చును. శ్రాద్ధదినమున కర్త స్నానాదులు ముగించుకొని, ధౌతవస్త్రములు ధరించి, ఊర్ధ్వపుండ్రములను పెట్టుకొని, సంధ్యావందనమును, విచ్ఛిన్నాగ్నిసంధానమును, ఔపాసనమును, భగవదారాధ నను చేసి, మధ్యాహ్నమైన తరువాత బ్రాహ్మణులను రావించి శ్రాద్ధ మారంభింపవలెను. శ్రాద్ధ మందు కందిపప్పు, వంకాయ, దొండ, బీర, కంద, బచ్చలి, బూడిదగుమ్మడి, గోంగూర, బీట్రూట్, టొమాటో, క్యాబేజీ, మునగ, కాలీఫ్లవర్, గాజరగడ్డ, జామపండ్లు, ఉల్లి, వెల్లుల్లి, తీయ పొట్లకాయలు, వర్జ్యములు. అట్లే తిలలు, పెసలు, మినుములు మినహా మిగిలిన కృష్ణధాన్యము లన్నియు వర్జ్యములు. గోధుమలు, బియ్యము, ఆవాలు, ద్రాక్ష, శొంఠి, బెల్లము, అల్లము, శనగపప్పు, పెసరపప్పు, మినపపప్పు, బొబ్బరలు, చింతపండు, చక్కెర, అరటిపండ్లు, పనస పండ్లు, మామిడిపండ్లు, లవంగములు, నీరు గలిపిన ఆవు (లేక గేదె) పెరుగు, నేయి, నూనె, ఏలకులు, పోకచెక్కలు, తమలపాకులు, దోసకాయ, చేదుపొట్ల, చేమగడ్డ, గోరుచిక్కుడు, చిక్కుడు, మంచిగుమ్మడి, కాకర, ఆగాకర, బెండ, తోటకూరకాడలు, వెలగ, మామిడి, బలుసుకూర, కొబ్బరి, నిమ్మ, కరివేప, కొత్తిమిరి - ఇవన్నియు పనికివచ్చును. *"అగోధూమం చ యచ్ఛ్రాద్ధం మాష,ముద్గవివర్జితం, తైలపక్వేన రహితం కృతమప్యకృతం భవేత్"* - అనగా, గోధుమలు, మినుములు, పెసలు, తైలపక్వము - ఇవి లేకుండ పెట్టిన శ్రాద్ధము పెట్టనట్లే - అని యున్నందున ఇవి మాత్రము అవశ్యముగా శ్రాద్ధపాకములో నుండవలెను. ఇక్కడ ముఖ్యమైన కొన్ని నియమములే చెప్పబడినవి. ఇంకను విశేషమైన నియమములు "ధర్మసింధువు", "నిర్ణయసింధువు" వంటి ధర్మశాస్త్రముల ద్వారా గ్రహించునది.

సంకల్పశ్రాద్ధమ్

[1]అథ కర్తా మాధ్యాహ్నికం, భగవదారాధనం చ కృత్వా, పాదౌ ప్రక్షాళ్య, ద్విరాచమ్య, పవిత్రం ధృత్వా, సతిలదర్భాక్షతాన్ గృహీత్వా, భగవత్సన్నిధౌ న్యస్య,

స్వశేషభూతేన మయా స్వీయైః సర్వ పరిచ్ఛదైః।
విధాతుం ప్రీతమాత్మానం దేవః ప్రక్రమతే స్వయమ్॥

- ఇతి సాత్త్వికత్యాగం కృత్వా, ప్రణమ్య, సకూర్చోదకుంభం తిలదర్భాక్షతాం చ గృహీత్వా,

"సమస్త సంపత్సమవాప్తి హేతవః। సముత్థితాపత్కులధూమకేతవః।
అపారసంసారసముద్రసేతవః। పునన్తు మాం బ్రాహ్మణపాదపాంసవః॥
ఆపద్ఘనధ్వాంత సహస్రభానవః। సమీహితార్థార్పణకామధేనవః।
సమస్తతీర్థాంబు పవిత్రమూర్తయో। రక్షన్తు మాం బ్రాహ్మణపాదపాంసవః।
నమో బ్రహ్మణ్య దేవాయ గోబ్రాహ్మణ హితాయ చ।
జగద్ధితాయ కృష్ణాయ గోవిన్దాయ నమో నమః॥"

- ఇత్యుపవీతీ, నిమంత్రిత బ్రాహ్మణాన్ ప్రదక్షిణీకృత్య, "యావతీర్వై దేవతాస్తాస్సర్వా వేదవిదీ బ్రాహ్మణే వసన్తి। తస్మాద్బ్రాహ్మణేభ్యో వేదవిద్భ్యో దివేదివే నమస్కుర్యాన్నాశ్లీలం కీర్తయేదేతా ఏవ దేవతాః ప్రీణాతి॥" - ఇత్యుపవీతీ ప్రణమ్య,

---

[1]కర్త మాధ్యాహ్నికమును, భగవదారాధనను కూడ చేసి, కాళ్లు కడిగికొని, రెండుసార్లు ఆచమించి, మూడుదర్భలచే కట్టిన పవిత్రమును పెట్టుకొని తిలాక్షతలను దర్భలను (అక్షతలనగా నాన్చిన తెల్లబియ్యము, పసుపు అక్షతలు కాదు) ఒక తట్టలో నుంచి, దానిని భగవత్సన్నిధిలో నుంచి, "స్వశేషభూతేన మయా" - అని చెప్పి సాత్త్వికత్యాగమును చేసి, పెరుమాండ్లకు ప్రణమించి, ఆ తట్టను కూర్చతో గూడిన ఉదకుంభమును గూడ చేతిలో పట్టుకొని "సమస్త సంపత్సమవాప్తిహేతవః---- గోవిన్దాయ నమో నమః" - పర్యంతము చెప్పి తిలాక్షతలను భూమిపై చల్లి, నిమంత్రితవిప్రులను ప్రదక్షిణము చేసి, "యావతీర్వై దేవతాః" - అను మంత్రముతో వారికి సాష్టాంగనమస్కారము చేసి, (సూచన: కర్త తమ్ములచట నున్నచో వారును పవిత్రమును ధరించి ప్రదక్షిణము చేసి నమస్కరింపవలెను గాని తిలాక్షతలు తీసికొన నవసరము లేదు.)

[2]ప్రాచీనావీతీ, "స్వామినః అస్మిన్దివసే -----గోత్రం -----శర్మాణం మమ పితరం (అథవా,----గోత్రాం ----నామ్నీం మమ మాతరం) ఉద్దిశ్య ప్రత్యాబ్దికశ్రాద్ధం సంకల్ప విధానేన కర్తుకామోస్మి। అయం దేశశ్చ కాలశ్చ అస్మిన్గేహే విద్యమానపక్వాపక్వ పదార్థాః శ్రాద్ధార్హాః భూయాసుః। ఇదం క్షేత్రం గయాక్షేత్రసదృశం భూత్వా మమ పితుః (మాతుః) ప్రత్యాబ్దికశ్రాద్ధకరణే. మమ అధికారసంపదస్త్వితి భవన్తో మహాన్తోఽను గృహ్ణన్తు" - ఇతి ప్రార్థ్య, "తథాస్తు! అధికారసంపదస్తు!" - ఇతి ప్రతివచనం ప్రాప్య, [3]ఉపవీతీ, ఉదఙ్ముఖః, "శ్రాద్ధభూమిం గయాం ధ్యాత్వా, ధ్యాత్వా దేవం గదాధరమ్"- ఇత్యుక్త్వా, ప్రాచీనావీతీ దక్షిణాభిముఖః, "వస్వాదీంశ్చ పితౄన్ ధ్యాత్వా, తతః శ్రాద్ధం ప్రవర్తయే"- ఇతి ప్రార్థయేత్. "ప్రవర్తయ"- ఇతి ప్రతివచనమ్.

సంకల్పః: [4]కర్తా ఉపవీతీ, దర్భేష్వాసీనః, దర్భాన్ ధారయమాణః, పవిత్రపాణిః త్రిః ప్రాణానాయమ్య,

శ్రీమాన్వేంకటనాథార్యః కవితార్కికకేసరీ।
వేదాంతాచార్యవర్యో మే సన్నిధత్తాం సదా హృది॥
గురుభ్యస్తద్గురుభ్యశ్చ నమోవాకమధీమహే।

---

[2] ఆపైని ప్రాచీనావీతియై, "స్వామినః---మహాన్తోనుగృహ్ణన్తు" - అని ప్రార్థించి, "తథాస్తు! అధికారసంపదస్తు"- అని స్వాముల అంగీకారమును పొందవలెను.

[3]తరువాత కర్త ఉపవీతితో ఉత్తరాభిముఖుడై "శ్రాద్ధభూమిం గయాం ధ్యాత్వా, ధ్యాత్వా దేవం గదాధరమ్" - అని చెప్పుచు రెండడుగులు నడచి, పిదప దక్షిణాభిముఖుడై ప్రాచీనావీతితో, "వస్వాదీంశ్చ పితౄన్ ధ్యాత్వా, తతః శ్రాద్ధం ప్రవర్తయే"- అని చెప్పుచు మఱొక రెండడుగులు నడచి, "ప్రవర్తయ"- అని స్వాముల అంగీకారమును పొంది,

[4] ఉపవీతియై దర్భలపై కూర్చుండి, రెండు దర్భలను చిటికెనవ్రేలు, చూపుడువ్రేళ్లకు మధ్య పట్టుకొని, మూడుదర్భల పవిత్రమును ధరించి, మూడు సార్లు ప్రాణాయామము చేసి, "శ్రీమాన్ వేంకటనాథార్యః-----ప్రక్రమతే స్వయమ్" -పర్యంతము చెప్పి, ప్రాచీనావీతియై, "హరిరోం తత్సత్ -----ప్రత్యాబ్దికశ్రాద్ధం కరిష్యే" - అని సంకల్ప మును చెప్పి, "కురుష్వ"- అని బ్రాహ్మణానుజ్ఞను పొందవలెను.

వృణీమహే చ తత్రాద్యౌ దంపతీ జగతాం పతీ॥
స్వశేషభూతేన మయా స్వీయైః సర్వ పరిచ్ఛదైః।
విధాతుం ప్రీతమాత్మానం దేవః ప్రక్రమతే స్వయమ్॥

ప్రాచీనావీతీ, "హరిరోం తత్సత్ శ్రీగోవిన్ద గోవిన్ద గోవిన్ద అస్య శ్రీ భగవతః మహాపురుషస్య విష్ణోరాజ్ఞయా ప్రవర్తమానస్య అద్యబ్రహ్మణః ద్వితీయపరార్ధే శ్వేతవరాహకల్పే వైవస్వతమన్వంతరే అష్టావింశతితమే కలియుగే ప్రథమపాదే జంబూద్వీపే భారతవర్షే భరతఖండే శకాబ్దే మేరోర్దక్షిణదిగ్భాగే అస్మిన్ వర్తమానే వ్యావహారికే ప్రభవాదిషష్టిసంవత్సరాణాం మధ్యే -----సంవత్సరే -----అయనే -----ఋతౌ ----మాసే-----పక్షే----తిథౌ-----వాసరే-----నక్షత్రయుక్తాయాం శ్రీవిష్ణుయోగ శ్రీవిష్ణుకరణ ఏవం గుణవిశేషణవిశిష్టాయాం అస్యాం పుణ్యతిథౌ శ్రీభగవదాజ్ఞయా భగవత్కైఙ్కర్యరూపం-----గోత్రస్య-----శర్మణః మమ పితుః (అథవా, -----గోత్రాయాః ------నామ్న్యాః మమ మాతుః) ప్రత్యాబ్దికశ్రాద్ధం సంకల్పవిధానేన కరిష్యే" - ఇతి సంకల్ప్య, "కురుష్వ"- ఇతి ప్రతివచనం ప్రాప్య,

విశ్వేదేవానాం వరణమ్:[5] ఉపవీతీ, విశ్వేదేవహస్తే ఆపః ప్రదాయ, "-----గోత్రస్య---శర్మణః మమ పితుః (అథవా, ------గోత్రాయాః------నామ్న్యాః మమ మాతుః) ప్రత్యాబ్దికశ్రాద్ధే పురూరవార్ద్రవసంజ్ఞక విశ్వేషాం దేవానామిదమాసనమ్" - ఇత్యాసనార్థం దర్భాన్ వామభాగే భూమౌ దత్వా, [6]పునరపః ప్రదాయ, "పురూరవార్ద్రవసంజ్ఞక

---

[5] ఉపవీతియై కూర్చతో విశ్వేదేవుల కుడిచేతిలో జలము నుంచి, "------ గోత్రస్య ------ విశ్వేషాం దేవానామిదమాసనమ్"- అని చెప్పి రెండు ఉత్తరాగ్రపు దర్భలను విశ్వేదేవులకు ఎడమవైపున భూమిపై ఆసనార్థము వేయవలెను.

[6] విశ్వేదేవుల చేతిలో కూర్చచేత మఱల నుదకము నిచ్చి, "పురూరవార్ద్రవసంజ్ఞక విశ్వేదేవార్థే భవతా క్షణః కర్తవ్యః"- అని రెండు దర్భలను అక్షతలతో సహ వారి కుడిచేతిమీదుగా క్రిందికి విడువవలెను; విశ్వేదేవులు "ఓం తథా"-అని ప్రతివల్కవలెను. కర్త మఱల "ప్రాప్నువన్తు భవన్తః" అని పల్కగా, విశ్వేదేవులు "ప్రాప్నువామ" అని ప్రతివల్కవలెను. తరువాత కర్త "అలంకారార్థే

విశ్వేదేవార్థే భవతా క్షణః కర్తవ్యః" - ఇతి హస్తే దర్భాక్షతాన్ దద్యాత్. "ఓం తథా" - ఇతి ప్రతివచనమ్. కర్తా: "ప్రాప్నువన్తు భవన్తః" - "ప్రాప్నువామ" - ఇతి ప్రతివచనమ్. "అలంకారార్థే ఇమే అక్షతాః/ సకలారాధనైః స్వర్చితమ్" - ఇత్యక్షతైరర్చయేత్.

పిత్రాదీనాం వరణమ్: [7]ప్రాచీనావీతీ, పితృహస్తే అపః ప్రదాయ, ----గోత్రస్య ----- శర్మణః మమ పితుః ప్రత్యాబ్దికశ్రాద్ధే వసురుద్రాదిత్యస్వరూపాణాం అస్మత్పితృపితామహప్రపితామహానాం ఇదమాసనమ్ (అథవా,----గోత్రాయాః-----నామ్న్యాః మమ మాతుః ప్రత్యాబ్దికశ్రాద్ధే వసురుద్రాదిత్యస్వరూపాణాం అస్మన్మాతృపితామహీప్రపితామహీనాం ఇదమాసనమ్) "- ఇత్యాసనార్థం దక్షిణభాగే భూమౌ దర్భత్రయభుగ్నం దత్వా, పునరపః ప్రదాయ, "-----గోత్రస్య ----శర్మణః మమ పితుః ప్రత్యాబ్దికశ్రాద్ధే వసురుద్రాదిత్యస్వరూప అస్మత్పితృపితామహప్రపితామహార్థే భవతా క్షణః కర్తవ్యః (అథవా,----గోత్రాయాః-----నామ్న్యాః మమ మాతుః ప్రత్యాబ్దికశ్రాద్ధే వసురుద్రాదిత్యస్వరూప అస్మన్మాతృపితామహీప్రపితామహ్యర్థే భవతా క్షణః కర్తవ్యః)" - ఇతి ద్వౌ దర్భౌ దద్యాత్. "ఓం తథా" - ఇతి ప్రతివచనమ్. కర్తా: "ప్రాప్నువన్తు భవన్తః" - "ప్రాప్నువామ" - ఇతి ప్రతివచనమ్. "అలంకారార్థే ఇమే తిలాః/ సకలారాధనైః స్వర్చితమ్" - ఇతి తిలైరర్చయేత్.

ఇమే అక్షతాః/ సకలారాధనైః స్వర్చితమ్/"- అని శ్వేతాక్షతలను విశ్వేదేవులయొక్క కుడివైపు వేసి అర్చింపవలెను.

[7] తరువాత ప్రాచీనావీతియై, పితృస్థానబ్రాహ్మణుని హస్తమందు కూర్చతో జలము నొసగి, "----- గోత్రస్య ----ఇదమాసనమ్" - అని ఆసనమునకై మూడుదర్భలతో కట్టిన భుగ్నమును అతనికి కుడివైపు భూమిపై వేసి, మరల కూర్చతో చేతిలో నీటి నొసగి, "------ గోత్రస్య ---- భవతా క్షణః కర్తవ్యః" - అనుచు మూడుదర్భలను తిలలతో సహ అతని కుడి అఱచేతి మీదుగా రెండువైపులా పడునట్లు వేసి (సూచన: కొందఱిచట దర్భలకు బదులు 3 దర్భల భుగ్నము నుంచుచున్నారు), "ఓం తథా" - అని అతనిచే చెప్పించు కొని, "ప్రాప్నువన్తు భవన్తః "- అని ప్రార్థించి, "ప్రాప్నువామ" - అని అతనిచే చెప్పించుకొని, "అలంకారార్థే ఇమే తిలాః/ సకలారాధనైః స్వర్చితమ్/"- అని అతని ఎడమ వైపు కొన్ని తిలలను చల్లి పూజించవలెను.

విష్ణోర్వరణమ్: ఉపవీతీ, విష్ణుహస్తే ఆపః ప్రదాయ, *"---- గోత్రస్య ---శర్మణః మమ పితుః (అథవా, ----గోత్రాయాః ----నామ్న్యాః మమ మాతుః) ప్రత్యాబ్దికశ్రాద్ధే శ్రాద్ధ సంరక్షక శ్రీమహావిష్ణో ఇదం తే ఆసనమ్"*- ఇత్యాసనార్థం వామభాగే భూమౌ ద్వౌ దర్భౌ దత్త్వా, పునరపః ప్రదాయ, *"శ్రాద్ధసంరక్షక శ్రీమహావిష్ణ్వర్థే భవతా క్షణః కర్తవ్యః"*- ఇతి దర్భాక్షతాన్ దద్యాత్. *"ఓం తథా"*- ఇతి ప్రతివచనమ్. కర్తా: *"ప్రాప్నోతు భవాన్"*-*"ప్రాప్నువాని"*- ఇతి ప్రతివచనమ్. *"అలంకారార్థే ఇమే అక్షతాః/ సకలారాధనైః స్వర్చితమ్/"*- [8]ఇత్యక్షతైరర్చయేత్.

పాద్యస్థానార్చనమ్:

[9]గృహాంగణే పూర్వదిగ్భాగే ఉత్తరే చతురశ్రం, దక్షిణతః మండలం కృత్వా, కర్తా పూర్వాభిముఖో భూత్వా,

---

[8] ఉపవీతియై విష్ణుస్థాననిమంత్రితవిప్రుని చేతిలో కూర్చ తోడ ఉదకము నిచ్చి, *"--- గోత్రస్య --- శ్రీమహావిష్ణోరిదం తే ఆసనం"*- అని ఆసనార్థం రెండు ఉత్తరాగ్రపు దర్భలను అతనికి ఎడమ వైపు భూమిపై వేసి, మఱల కూర్చతో జలము నొసగి, ఆపైని *"శ్రాద్ధసంరక్షక శ్రీమహావిష్ణ్వర్థే భవతా క్షణః కర్తవ్యః"*- అని అతని కుడిచేతి మీదుగా రెండుదర్భలను శ్వేతాక్షతలతో సహ వదలవలెను; విష్ణువు *"ఓం తథా"*- అని చెప్పవలెను. అప్పుడు కర్త *"ప్రాప్నోతు భవాన్"* అని పల్కగా, విష్ణువు *"ప్రాప్నువాని"* అని చెప్పవలెను. తర్వాత కర్త *"అలంకారార్థే ఇమే అక్షతాః/ సకలారాధనైః స్వర్చితమ్/"*- అని శ్వేతాక్షతల నతని కుడివైపు వేసి అర్చింపవలెను.

[9] ఇంటికి తూర్పున గృహాంగణమందు ఉత్తరమున చతురస్రము, దక్షిణమున వృత్తాకారము గల రెండు స్థలశుద్ధులను చేసి, వాటి ముందు కర్త పూర్వాభిముఖుడై నిలబడి,

1. ఉపవీతియై *"-----గోత్రస్య ----విశ్వేషాం దేవానాం పాద్యస్థానే ఇదమాసనమ్"*- అని రెండు ఉత్తరాగ్రపుదర్భలను ఉత్తరమండలములో నుంచి, *"ఇదమర్చనమ్*- అని శ్వేతాక్షతలను వేసి,

2. ప్రాచీనావీతియై *"----గోత్రస్య ----ప్రపితామహానాం పాద్యస్థానే ఇదమాసనమ్"* - అని వృత్తాకారమండలములో దక్షిణాగ్రభుగ్నము నుంచి, *"ఇదమర్చనమ్"*- అని తిలలను వేసి,

3. ఉపవీతియై, *"----గోత్రస్య ----శ్రీమహావిష్ణోః పాద్యస్థానే ఇదమాసనమ్"* - అని ఉత్తర మండలమందు రెండు ఉత్తరాగ్రపు దర్భల నుంచి, *"ఇదమర్చనమ్"*- అని శ్వేతాక్షల నుంచి,

1. ఉపవీతీ, "-----గోత్రస్య -----శర్మణః మమ పితుః (అథవా,----గోత్రాయాః----నామ్న్యాః మమ మాతుః) ప్రత్యాబ్దికశ్రాద్ధే పురూరవార్ద్రవసంజ్ఞక విశ్వేషాం దేవానాం పాద్యస్థానే ఇదమాసనమ్" - ఇత్యుత్తర(చతురశ్ర) మండలే దర్భాన్నిధాయ, "ఇదమర్చనమ్"- ఇత్యక్షతైరభ్యర్చ్య,

2. ప్రాచీనావీతీ, "----గోత్రస్య ----శర్మణః మమ పితుః ప్రత్యాబ్దికశ్రాద్ధే వసురుద్రాదిత్య స్వరూపాణాం పితృపితామహప్రపితామహానాం పాద్యస్థానే ఇదమాసనమ్ (అథవా,----గోత్రాయాః ----నామ్న్యాః మమ మాతుః ప్రత్యాబ్దికశ్రాద్ధే వసురుద్రాదిత్యస్వరూపాణాం మాతృపితామహిప్రపితామహీనాం పాద్యస్థానే ఇదమాసనమ్)" - ఇతి దక్షిణ మండలే భుగ్నన్నిధాయ, "ఇదమర్చనమ్"- ఇతి తిలైరభ్యర్చ్య,

3. ఉపవీతీ, "-----గోత్రస్య----శర్మణః మమ పితుః (అథవా, -----గోత్రాయాః-----నామ్న్యాః మమ మాతుః) ప్రత్యాబ్దికశ్రాద్ధే శ్రాద్ధసంరక్షక శ్రీమహావిష్ణోః పాద్యస్థానే ఇదమాసనమ్"- ఇత్యాసనార్థముత్తరమణ్డలే ద్వౌ దర్భౌ నిధాయ, "ఇదమర్చనమ్"- ఇత్యక్షతైరభ్యర్చ్య,

విశ్వేదేవానాం పాదప్రక్షాళనమ్: [10]కర్తా ప్రత్యఙ్ముఖో భూత్వా, ఉపవీతీ, ఉత్తర మణ్డలే, "---గోత్రస్య---శర్మణః మమ పితుః (అథవా,----గోత్రాయాః----నామ్న్యాః మమ మాతుః) ప్రత్యాబ్దికశ్రాద్ధే పురూరవార్ద్రవసంజ్ఞక విశ్వేదేవాః స్వాగతమ్" - ఇతి కర్తా, "సుస్వాగతమ్"- ఇతి ప్రతివచనమ్. "ఇదమర్ఘ్యమ్" - "అస్త్వర్ఘ్యమ్" - ఇతి ప్రతి వచనమ్.

---

[10] కర్త పశ్చిమాభిముఖుడై, ఉపవీతియై, "----గోత్రస్య ----విశ్వేదేవాః స్వాగతమ్"- అనుచు ఉత్తరమణ్డలములోనికి విశ్వేదేవుల నాహ్వానించి, వారి పాదములమీదుగా రెండుదర్భలను ఉత్తరాంతముగా వేయుచు స్వాగతము పల్కగా, విశ్వేదేవులు "సుస్వాగతమ్" అని చెప్పవలెను. తరువాత "ఇదమర్ఘ్యమ్" అని చెప్పుచు కర్త అక్షతోదకమును వారి దోసిలియందుంచగా, వారు "అస్త్వర్ఘ్యమ్"- అని చెప్పవలెను.

[11]తతః పవిత్రమాదాయ, *"శుక్రమసి జ్యోతిరసి తేజోఽసి దేవోవస్సవితోత్పునాత్వచ్ఛిద్రేణ పవిత్రేణ వసో స్సూర్యస్య రశ్మిభిః"* - ఇతి భోక్తృపాదయోరుపరి ఆజ్యం విలిప్య, *"గన్ధ ద్వారాం దురాధర్షాం నిత్యపుష్టాం కరీషిణీమ్। ఈశ్వరీగ్ం సర్వ భూతానాం తామిహోపహ్వయే శ్రియమ్॥"*- ఇతి గోమయానులేపనం కృత్వా, *"శం నో దేవీరభిష్టయ ఆపో భవన్తు పీతయే। శంయోరభిస్రవన్తు నః॥"*- ఇత్యాజాన్వాజంఘం కర్తా సాక్షతోదకేన విప్రపాదద్వయం ప్రక్షాళ్య, తత్పాదోదకం శిరసి ప్రోక్ష్య, స్వహస్తౌ ప్రక్షాళ్య, పునః పవిత్రం ధృత్వా, విప్రాయ జలాంజలిం దద్యాత్. తతో విప్రః *"మయి మహో మయి యశో మయీన్ద్రియం వీర్యమ్"* - ఇతి కర్తుః దక్షిణాంసం స్పృశేత్.

పితౄణాం పాదప్రక్షాళనమ్: [12] ప్రాచీనావీతీ దక్షిణమండలే, *"----గోత్రస్య----- శర్మణః మమ పితుః ప్రత్యాబ్దికశ్రాద్ధే వసురుద్రాదిత్యస్వరూప అస్మత్పితృపితామహ*

---

[11] తదుపరి కర్త తన చేతి పవిత్రమును తీసి కుడిచెవిసందున పెట్టుకొని, *"శుక్రమసి---"*- అను మంత్రముతో విశ్వేదేవుల పాదములపై నేతిని రాచి, *"గన్ధద్వారాం దురాధర్షాం ---"* అను మంత్ర ముతో వారిపాదములపై గోమయమును (లేదా మంచిగంధమును) రుద్ది, *"శం నో దేవీరభిష్టయ "* - అను మంత్రముతో మోకాటిపర్యంతము వారి పాదములను బాగుగా కడిగి, ఆ పాదోదక మును కర్తయు, అతని తమ్ములును తమ తలలపై ప్రోక్షించుకొని, కర్త తన చేతులను కూడ కడిగికొని, చెవిసందు నందుంచుకొన్న పవిత్రమును తిరిగి ధరించి, వారికి కూర్చనుంచిన ఉద కుంభమునుండి జలాంజలి నొసగవలెను. అపుడు వారు *" మయి మహో"* - అను మంత్రమును చెప్పుచు వారి కుడిచేతితో కర్తయొక్క కుడిభుజమును తాకవలెను. (గమనిక: మిగితా ఇద్దరు భోక్తల పాదప్రక్షాళనమును చేయునప్పుడును కర్త పశ్చిమాభిముఖుడుగనే ఉండి ఇవే మంత్ర ములను, ఇదే పద్ధతిని పాటింపవలెను గాని పితరులకు దీనిని ప్రాచీనావీతితో, తిలోదకములతో చేయవలెను. విష్ణువునకు ఉపవీతితో, శ్వేతాక్షతోదకముతో చేయవలెను. స్వాముల పాదము లకు ఘృత, గోమయలేపనము చేయునప్పుడు, వారి పాదములను కడుగునప్పుడును పవిత్ర మును ధరింప రాదు. అందుచే నప్పుడు పవిత్రమును చెవిసందునం దుంచుకొనవలెను.)

[12] ప్రాచీనావీతియై, *"----గోత్రస్య ----పితృపితామహప్రపితామహాః స్వాగతమ్"*- అనుచు దక్షిణమండలములో పితరులను నిల్పి మూడు దర్భలతో కట్టిన దక్షిణాగ్రపుభుగ్నమును దక్షి

ప్రపితామహోః స్వాగతమ్ (అథవా, "-----గోత్రాయాః-----నామ్న్యాః మమ మాతుః ప్రత్యాబ్దికశ్రాద్ధే వసురుద్రాదిత్యస్వరూప అస్మన్మాతృపితామహిప్రపితామహ్యాః స్వాగతమ్")- "సుస్వాగతమ్" - ఇతి ప్రతివచనమ్. "ఇదమర్ఘ్యమ్"- ఇతి కర్తా, "అస్త్వర్ఘ్యమ్" - ఇతి ప్రతివచనమ్. తతః పవిత్రమాదాయ, "శుక్రమసి జ్యోతిరసి తేజోఽసి దేవో వస్సవితోత్పునాత్వచ్ఛిద్రేణ పవిత్రేణ వసోస్సూర్యస్య రశ్మిభిః"- ఇతి భోక్తృపాదయోరుపరి ఆజ్యం విలిప్య, "గన్ధద్వారాం దురాధర్షాం నిత్యపుష్టాం కరీషిణీమ్। ఈశ్వరీగ్ంసర్వభూతానాం తామిహోపహ్వయే శ్రియమ్॥" - ఇతి గోమయానులేపనం కృత్వా, "సమస్తసంపత్సమవాప్తిహేతవః। సముత్థితాపత్కులధూమకేతవః। -అపారసంసారసముద్రసేతవః। పునన్తు మాం బ్రాహ్మణపాదపాంసవః॥"- [13]ఇత్యాజాన్వాజంఘం కర్తా తిలోదకేన విప్రపాదద్వయం ప్రక్షాళ్య, తత్పాదోదకం శిరసి ప్రోక్ష్య, స్వహస్తౌ ప్రక్షాళ్య, పునః పవిత్రం ధృత్వా, విప్రాయ జలాంజలిం దద్యాత్. తతో విప్రః "మయి మహో మయి యశో మయీన్ద్రియం వీర్యమ్" - ఇతి కర్తుః దక్షిణాంసం స్పృశేత్.

ణాంతముగా వారి పాదముల మీదుగా వేయగా, వారు "సుస్వాగతమ్"- అని చెప్పవలెను. తరువాత "ఇదమర్ఘ్యమ్" అని చెప్పుచు కర్త అక్షతోదకమును వారి దోసిలియందుంచగా, వారు "అస్త్వర్ఘ్యమ్"- అని చెప్పవలెను.

[13] తదుపరి కర్త తన చేతి పవిత్రమును తీసి కుడిచెవిసందున పెట్టుకొని, "శుక్రమసి"- అను మంత్రముతో పితరుల పాదములపై నేతిని రాచి, "గన్ధద్వారాం దురాధర్షాం ----" అను మంత్రముతో వారి పాదములపై గోమయమును (లేదా మంచిగంధమును) రుద్ది, "సమస్త సంపత్సమవాప్తిహేతవః -- బ్రాహ్మణపాదపాంసవః" అను శ్లోకమును చెప్పుచు మోకాటి పర్యంతము తిలోదకములతో వారి పాదములను బాగుగా కడిగి, ఆ పాదోదక మును కర్తయు, అతని తమ్ములును తమ తలలపై ప్రోక్షించుకొని, కర్త తన చేతులను కూడ కడిగికొని, చెవిసందునందుంచుకొన్న పవిత్రమును తిరిగి ధరించి, వారికి కూర్చనుంచిన ఉదకుంభమునుండి జలాంజలి నొసగవలెను. అపుడు వారు "మయి మహో"- అను మంత్రమును చెప్పుచు వారి కుడి చేతితో కర్తయొక్క కుడిభుజమును తాకవలెను.

విష్ణోః పాదప్రక్షాళనమ్: [14]ఉపవీతీ, *"-----గోత్రస్య ----శర్మణః మమ పితుః (అథవా, -----గోత్రాయాః -----నామ్న్యాః మమ మాతుః) ప్రత్యాబ్దికశ్రాద్ధే శ్రాద్ధ సంరక్షక శ్రీమహావిష్ణో స్వాగతమ్"* - ఇత్యుత్తరమణ్డలే విష్ణవే స్వాగతం కుర్యాత్. *"సుస్వాగతమ్"*- ఇతి ప్రతివచనమ్. [15] *"ఇదమర్ఘ్యమ్"* - *"అస్త్వర్ఘ్యమ్"*-ఇతి ప్రతివచనమ్.

[16]తతః పవిత్రమాదాయ, *శుక్రమసి జ్యోతిరసి తేజోఽసి దేవోవస్సవితోత్పునాత్వచ్ఛిద్రేణ పవిత్రేణ వసోస్సూర్యస్య రశ్మిభిః"* - ఇతి భోక్తృపాదయోరుపరి ఆజ్యం విలిప్య, *"గన్ధద్వారాం దురాధర్షాం నిత్యపుష్టాం కరీషిణీమ్। ఈశ్వరీగ్ంసర్వభూతానాం తామిహోపహ్వయే శ్రియమ్।"* - ఇతి గోమయానులేపనం కృత్వా, [17] *"తద్విష్ణోః పరమం పదగ్ం*

---

[14] ఉపవీతియై, *"---గోత్రస్య ---శ్రీమహావిష్ణో స్వాగతమ్"* - అని ఉత్తరమణ్డలములో విష్ణుస్థానభోక్తను నిల్పి, రెండుత్తరాగ్రపుదర్భల నతని పాదముల మీదుగా ఉత్తరాంతముగా వేయగా విష్ణుస్థానభోక్త *"సుస్వాగతమ్"*- అని ప్రతివల్కవలెను.

[15] తరువాత *"ఇదమర్ఘ్యమ్"* - అని కర్త అతని చేతిలో అర్ఘ్యజలము నుంచగా, అతడు *"అస్త్వర్ఘ్యమ్"* - అని చెప్పవలెను.

[16] తదుపరి కర్త తన చేతి పవిత్రమును తీసి కుడిచెవిసందున పెట్టుకొని, *"శుక్రమసి--"*- అను మంత్రముతో విష్ణుస్థాననిమంత్రితుని పాదములపై నేతిని రాచి, *"గన్ధద్వారాం దురాధర్షాం ---"* అను మంత్రముతో అతనిపాదములపై గోమయమును (లేదా మంచిగంధమును) రుద్ది,

[17] *"తద్విష్ణోః పరమం పదగ్ం"*- అను మంత్రముతో మోకాటిపర్యంతము అక్షతోదకములతో అతని పాదములను బాగుగ కడిగి, ఆ పాదోదక మును కర్తయు, అతని తమ్ములును తమ తలలపై ప్రోక్షించుకొని, కర్త తన చేతులను కూడ కడిగికొని, చెవిసందునందుంచుకొన్న పవిత్ర మును తిరిగి ధరించి, అతనికి కూర్చునుంచిన ఉదకుంభమునుండి జలాం జలి నొసగ వలెను. అప్పుడతడు *" మయి మహో"* - అను మంత్రమును చెప్పుచు అతని కుడిచేతితో కర్త యొక్క కుడిభుజమును తాకవలెను. తదుపరి కర్త పవిత్రమును విప్పి పడవేసి, కాలుసేతు లను కడిగికొని, అన్యపవిత్రమును ధరించి మండలముల కుత్తరమున తాను ముందుగా ఆచ మించి, పిదప బ్రాహ్మణులచే సైత మచట ఆచమింప జేసి వారితో సహ ఇంటిలోనికి ప్రవేశించ వలెను.

సదా పశ్యన్తి సూరయః। దివీవచక్షురాతతమ్। తద్విప్రాసో విపన్యవో జాగృవాగ్ం సస్సమింధతే। విష్ణోర్యత్పరమం పదమ్।" - ఇత్యాజాన్వాజంఘం కర్తా సాక్షతోదకేన విప్రపాదద్వయం ప్రక్షాళ్య, తత్పాదోదకం శిరసి ప్రోక్ష్య, స్వహస్తౌ ప్రక్షాళ్య, పునః పవిత్రం ధృత్వా, విప్రాయ జలాంజలిం దద్యాత్. తతో విప్రః "*మయి మహో మయి యశో మయీ న్ద్రియం వీర్యమ్*" - ఇతి కర్తుః దక్షిణాంసం స్పృశేత్. తతః కర్తా స్వస్యచ హస్తపాదౌ ప్రక్షాళ్య, పవిత్రం నిరస్య, అన్యపవిత్రం ధృత్వా, మండలస్యోత్తరే ఆచమ్య, విప్రానపి తత్రైవాచ మయ్య, అంతః ప్రవిశేత్.

భుక్తిస్థలావోక్షణమ్:

[18]తతః ప్రాచీనావీతీ, "*అపహతా అసురా రక్షాగ్ంసి పిశాచా యే క్షయన్తి పృథివీ మను। అన్యత్రేతో గచ్ఛన్తు యత్రైషాం గతం మనః। ఉదీరతామవర ఉత్పరాస ఉన్మధ్యమాః పితరస్సోమ్యాసః। అసుం య ఈయురవృకా ఋతజ్ఞా స్తే నోఽవన్తు పితరో హవేషు*" - (మాతృశ్రాద్ధేతు - *యత్రాసాం గతం మనః* - ఇతి) ఇతి తిలాక్షతాన్ భుక్తి దేశే ప్రకిరేత్.

[19] "*అపవిత్రః పవిత్రో వా సర్వావస్థాం గతోఽపి వా। యస్స్మరేత్ పుణ్డరీకాక్షం స బాహ్యాంభ్యంతరశ్శుచిః॥*" - ఇత్యద్భిరవోక్ష్య, "*ఓం భూర్భువస్సువః*" - ఇతి త్రిరుక్త్వా త్రిః ప్రోక్ష్య, విశ్వేదేవాః ప్రాఙ్ముఖాః, పితృపితామహప్రపితామహాః ఉత్తరాభిముఖాః, విష్ణుస్సర్వతో ముఖః - ఉపవేశ్య భోక్తౄనర్చయేత్.

---

[18] ప్రాచీనావీతియై, "*అపహతా అసురా---పితరో హవేషు*" అను మన్త్రముతో స్వాములు భుజించు చోట తిలాక్షతలను చల్లవలెను. ఆపైని,

[19] "*అపవిత్రః పవిత్రో వా సర్వావస్థాం గతోఽపి వా। యస్స్మరేత్ పుణ్డరీకాక్షం స బాహ్యాం భ్యంతరశ్శుచిః॥*"- అని భుక్తిస్థలమునందు నీటిని చల్లి, "*ఓం భూర్భువస్సువః*" - అని మూడు సార్లు చెప్పుచు మూడుసార్లు కూర్చతో జలమును ప్రోక్షించి, విశ్వేదేవస్థానభోక్తను ప్రాఙ్ముఖముగను, పిత్రాదిస్థానభోక్తను ఉత్తరముఖముగను, విష్ణుస్థానభోక్త నేదో ఒకవైపు ముఖము చేసియు భోజనస్థానమున కూర్చుండబెట్టి, వారిముందు భోజనపాత్రార్థము స్థలశుద్ధులను చేసి, వారిని అర్చింపవలెను.

విశ్వేదేవార్చనమ్

[20]ఉపవీతీ, విశ్వేదేవహస్తే శుద్ధోదకం దత్వా, "--- గోత్రస్య ---శర్మణః మమ పితుః (అథవా,----గోత్రాయాః---నామ్న్యాః మమ మాతుః) ప్రత్యాబ్దికశ్రాద్ధే పురూరవార్ద్రవ సంజ్ఞక విశ్వేషాం దేవానాం భోజనస్థానే ఇదమాసనమ్" - ఇత్యాసనం దర్భేణ దత్వా, పునరపః ప్రదాయ, "ఇదం భోజనపాత్రాసనమ్"- ఇతి భోజనపాత్రస్థానే దర్భాన్ దత్వా,

[21]"అర్చత ప్రార్చత ప్రియ మేధాసో అర్చత। అర్చన్తు పుత్రకా ఉతపురన్న ధృష్ణ్వర్చత। ఇదం వో అర్చనమ్"- ఇత్యక్షతైరభ్యర్చ్య, పవిత్రం కర్ణే నిధాయ,

[22]"గంధద్వారాం దురాధర్షాం నిత్యపుష్టాం కరీషిణీమ్। ఈశ్వరీగ్ం సర్వ భూతానాం తామిహోపహ్వయే శ్రియమ్" -----గోత్రస్య -----శర్మణః మమ పితుః (అథవా,----గోత్రాయాః -----నామ్న్యాః మాతుః) ప్రత్యాబ్దికశ్రాద్ధే పురూరవార్ద్రవ సంజ్ఞక విశ్వేదేవాః దేహాలంకరణార్థే అమీ వో గంధాః" - ఇతి గంధాన్ దత్వా, "సుగంధాః" - ఇతి ప్రతివచనం ప్రాప్య, పునః పవిత్రం ధృత్వా,

[23]"ఆయనే తే పరాయణే దూర్వా రోహన్తు పుష్పిణీః। హ్రదాశ్చ పుండరీకాణి సముద్రస్య గృహా ఇమే - ఇమాని వః పుష్పాణి, శ్రీతులసీదళాని సమర్పయామి"- ఇతి పుష్పాణి, తులసీదళాని చ దత్వా,

---

[20] కర్త ఉపవీతియై, విశ్వేదేవస్థానభోక్త ముందు కూర్చుండి, వారిచేతిలో కూర్చతో నుదకము నుంచి, "---గోత్రస్య --- శర్మణః --- ఇదమాసనమ్" - అని చెప్పి వారికి వెనుకవైపున ఆస నార్థం దర్భలను వేసి, మఱల శుద్ధోదకమును వారి చేతిలో నుంచి, "ఇదం భోజనపాత్రాసనమ్" - అని విశ్వేదేవులకు భోజనార్థము వేయు ఆకుక్రింద దర్భల నుంచి,

[21] "అర్చతప్రార్చత ---- ధృష్ణ్వర్చత"- అని విశ్వేదేవులపై శ్వేతాక్షతలు వేసి అర్చించి, కర్త తన పవిత్రమును తీసి చెవిసందున పెట్టుకొని,

[22] "గంధద్వారాం దురాధర్షాం --- అమీ వో గంధాః"- అని విశ్వేదేవులచేతిలో గంధము నొసగి, "సుగంధాః" - అని ప్రత్యుక్తుడై, తన చెవిసందులోనుంచిన పవిత్రమును తీసి మఱల ధరించి,

[23]"ఆయనే తే పరాయణే ---సమర్పయామి" - అని పుష్పములను, తులసీదళములను విశ్వే దేవుల దోసిటిలో నుంచి,

[24] "ఓం ధూరసి ధూర్వ ధూర్వన్తం ధూర్వ తం యోఽస్మాన్ ధూర్వతి తం ధూర్వ యం వయం ధూర్వామస్త్వం దేవానామసి - ఉదకేనైవ సాంకల్పితో ధూపః" - ఇతి విశ్వే దేవహస్తే ధూపప్రత్యామ్నాయం కూర్చోదకం దత్వా, "సుధూపః" - ఇతి ప్రతివచనం ప్రాప్య,

[25] "ఉద్దీప్యస్వ జాతవేదోపఘ్నన్ నిర్ఋతిం మమ/ పశూగ్ంశ్చ మహ్యమావహ జీవనం చ దిశో దిశ/ అవలోకనార్థమయం వో దీపః - జ్వాలాభేదేన భగవత్సన్నిధిస్థిత మయం వో దీపః" - ఇతి విశ్వేదేవహస్తే దీపప్రత్యామ్నాయం కూర్చోదకం దత్వా, "సుజ్యోతిః" - ఇతి ప్రతివచనం ప్రాప్య,

[26] "యువా సువాసాః పరివీత ఆగాత్/ స ఉశ్రేయాన్ భవతి జాయమానః/ తం ధీరాసః కవయ ఉన్న యన్తి స్వాధియో మనసా దేవయంతః/ ఆచ్ఛాదనార్థం, ఉత్తరీ- యార్థమిదం వస్త్రయుగ్మమ్" - ఇతి వస్త్రయుగ్మం (తదభావే ద్వౌ దర్భౌ) దత్వా, "కర శుద్ధ్యర్థమిదం వలయపవిత్రమ్" - ఇతి వలయపవిత్రం దత్వా, [27] "శేషోపచారార్థమిమే అక్షతాః/ సకలారాధనైః స్వర్చితమ్/" - ఇత్యక్షతైరర్చయేత్ - "అస్త్వర్చితమ్" - ఇతి ప్రతి వచనమ్.

పిత్రాద్యర్చనమ్

ప్రాచీనావీతీ, పితృ (మాతృ) హస్తే శుద్ధోదకం ప్రదాయ, "----గోత్రస్య ----శర్మణః మమ పితుః ప్రత్యాబ్దికశ్రాద్ధే అస్మత్పితృపితామహప్రపితామహానాం భోజనస్థానే ఇద మాసనమ్ (అథవా, -----గోత్రాయాః ----నామ్న్యాః మమ మాతుః ప్రత్యాబ్దికశ్రాద్ధే

---

[24] "ఓం ధూరసి ధూర్వ ధూర్వంతం --- ప్రాణతృప్త్యర్థమయం వో ధూపః" - అని ధూపప్రత్యా మ్నాయముగ కూర్చతో జలము నొసగి, "సుధూపః" - అని వారిచే చెప్పించుకొని,

[25] "ఉద్దీప్యస్వ జాతవేదోపఘ్నన్ ---జ్వాలాభేదేన భగవత్సన్నిధిస్థితమిదం వో దీపః" - అని దీపప్రత్యామ్నాయముగ కూర్చతో జలము నొసగి, "సుజ్యోతిః" - అని వారిచే చెప్పించుకొని,

[26] "యువా సువాసాః---వస్త్రయుగ్మమ్" - అని క్రొత్తధోవతి, ఉత్తరీయములను (అవి లేకున్న రెండు దర్భలను) ఇచ్చి, "కరశుద్ధ్యర్థమిదం వలయపవిత్రమ్" - అని వలయపవిత్రము నొసగి,

[27] "శేషోపచారార్థే ఇమే అక్షతాః/ సకలారాధనైః స్వర్చితమ్/" - అని వారిపై అక్షతలను వేసి అర్చించి, "అస్త్వర్చితమ్" - అని వారిచే చెప్పించుకొనవలెను.

మాతృపితామహిప్రపితామహీనాం భోజనస్థానే ఇదమాసనమ్)"- [28]ఇతి ఖుగ్నేనాసనం దత్వా, పునరపః ప్రదాయ, "ఇదం భోజనపాత్రాసనమ్" - ఇతి భోజనపాత్రస్థానే ఖుగ్నం దత్వా,

[29] "అర్చత ప్రార్చత ప్రియమేధాసో అర్చత। అర్చన్తు పుత్రకా ఉత పురన్న ధృష్ణ్వర్చత। ఇదం వో అర్చనమ్" - ఇతి తిలైరభ్యర్చ్య, పవిత్రం కర్ణే నిధాయ,

[30] "గంధద్వారాం దురాధర్షాం నిత్యపుష్టాం కరీషిణీమ్। ఈశ్వరీగ్ం సర్వ భూతానాం తామిహోపహ్వయే శ్రియమ్" -----గోత్రస్య----శర్మణః మమ పితుః ప్రత్యాబ్ధికశ్రాద్ధే పితృపితామహప్రపితామహానాం దేహాలంకరణార్థం యథా భాగశః అమీ వో గంధాః (అథవా, ----గోత్రాయాః ----నామ్న్యాః మమ మాతుః ప్రత్యాబ్ధిక శ్రాద్ధే మాతృపితామహిప్రపితామహీనాం దేహాలంకరణార్థం యథా భాగశః అమీ వో గంధాః)."- ఇతి గంధాన్ దత్వా, "సుగంధాః" - ఇతి ప్రతివచనం ప్రాప్య,

[31] పునః పవిత్రం ధృత్వా, "ఆయనే తే పరాయణే దూర్వా రోహన్తు పుష్పిణీః। హ్రదాశ్చ పుండరీకాణి సముద్రస్య గృహా ఇమే - ఇమాని వః పుష్పాణి, శ్రీ తులసీదళాని సమర్పయామి"- ఇతి పుష్పాణి, తులసీదళాని చ దత్వా,

---

28 కర్త ప్రాచీనావీతియై పితృస్థాననిమంత్రితుని ముందు కూర్చుండి, ఉదకుంభమునుండి కూర్చతో అతని చేతిలో శుద్ధోదకము నిచ్చి, "---గోత్రస్య---ఇదమాసనమ్"- అని అతడు కూర్చుండుచోట నొక ఖుగ్నము నుంచి, "ఇదం భోజనపాత్రాసనమ్" - అని అతని భోజన పాత్ర క్రింద నొక ఖుగ్నము నుంచి, మఱల అతని చేతిలో శుద్ధోదకము నుంచి,

29 "అర్చత ప్రార్చత --ధృష్ణ్వర్చత"- అని అతనిపై తిలలను వేసి అర్చించి, కర్త తన పవి త్రమును తీసి కుడిచెవిసందున పెట్టుకొని,

30 "గంధద్వారాం దురాధర్షాం --- అమీ వో గంధాః"- అని అతని చేతిలో గంధము నొసగి, "సుగంధాః"- అని అతనిచే చెప్పించుకొని,

31 పవిత్రమును మఱల ధరించి "ఆయనే తే పరాయణే ---సమర్పయామి" - అని పుష్పము లను, తులసీదళములను అతని దోసిటిలో నుంచి,

[32] *"ఓం ధూరసి ధూర్వ ధూర్వన్తం ధూర్వ తం యోఽస్మాన్ ధూర్వతి తం ధూర్వ యం వయం ధూర్వామస్త్వం దేవానామసి - ఉదకేనైవ సాంకల్పితో ధూపః"* - ఇతి పితృ హస్తే ధూపప్రత్యామ్నాయం కూర్చోదకం దత్వా, *"సుధూపః"* - ఇతి ప్రతివచనం ప్రాప్య,

[33] *"ఉద్దీప్యస్వ జాతవేదోపఘ్నన్ నిరృతిం మమ। పశూగ్ంశ్చ మహ్యమావహ జీవనం చ దిశో దిశ। అవలోకనార్థమయం వో దీపః - జ్వాలాభేదేన భగవత్సన్నిధిస్థిత మయం వో దీపః"* - ఇతి పితృ (మాతృ) హస్తే దీపప్రత్యామ్నాయం కూర్చోదకం దత్వా, *"సుజ్యోతిః"* - ఇతి ప్రతివచనం ప్రాప్య,

[34] *"యువా సువాసాః పరివీత ఆగాత్ । స ఉశ్రేయాన్ భవతి జాయమానః। తం ధీరాసః కవయ ఉన్నయన్తి స్వాధియో మనసా దేవయంతః। ఆచ్ఛాదనార్థం, ఉత్తరీయార్థమిదం వస్త్రయుగ్మమ్"* - ఇతి వస్త్రయుగ్మం, తదభావే దర్భౌ దత్వా, *"కరశుద్ధ్యర్థమిదం వలయపవిత్రమ్ "* - ఇతి వలయపవిత్రం దత్వా, [35] *"శేషోపచారార్థే ఇమే తిలాః। సకలారాధనైః స్వర్చితమ్"* - ఇతి తిలైరర్చయేత్ - *"అస్త్వర్చితమ్"* - ఇతి ప్రతివచనమ్.

విష్ణ్వర్చనమ్

[36] ఉపవీతీ, విష్ణుహస్తే శుద్ధోదకం దత్వా, *" ---గోత్రస్య ---శర్మణః మమ పితుః (అథవా, ---గోత్రాయాః---నామ్న్యాః మమ మాతుః) ప్రత్యాబ్దికశ్రాద్ధే శ్రాద్ధసంరక్షక శ్రీమహావిష్ణో*

---

[32] *"ఓం ధూరసి ధూర్వ ధూర్వంతం ---ఘ్రాణతృప్త్యర్థమయం వో ధూపః"* - అని ధూపప్రత్యామ్నాయముగ కూర్చతో జలము నొసగి, *"సుధూపః"* - అని అతనిచే చెప్పించుకొని,

[33] *"ఉద్దీప్యస్వ జాతవేదోపఘ్నన్ --- భగవత్సన్నిధిస్థితమయం వో దీపః"* - అని దీపప్రత్యామ్నాయముగ పితరుల చేతిలో కూర్చోదకము నొసగి, *"సుజ్యోతిః"* - అని చెప్పించుకొని,

[34] *"యువా సువాసాః --- వస్త్రయుగ్మమ్"* - అని క్రొత్తధోవతి, ఉత్తరీయములను, అవి లేకున్న రెండుదర్భల నొసగి, *"కరశుద్ధ్యర్థమిదం వలయపవిత్రమ్"* - అని వలయపవిత్రము నొసగి,

[35] *"శేషోపచారార్థే ఇమే తిలాః। సకలారాధనైః స్వర్చితమ్"* - అని అతనిపై తిలలను వేసి అర్చించి, *"అస్త్వర్చితమ్"* - అతనిచే చెప్పించుకొనవలెను.

[36] కర్త ఉపవీతియై, విష్ణుస్థాననిమంత్రితుడైన స్వామి ముందు కూర్చుండి, ఉదకుంభము నుండి కూర్చతో అతని చేతిలో శుద్ధోదకము నిచ్చి, *"----గోత్రస్య ---- శర్మణః ----*

భోజనస్థానే ఇదం తే ఆసనమ్ " - ఇత్యాసనం దర్భేణ దత్వా, పునశ్శుద్ధోదకం దత్వా, "ఇదం భోజనపాత్రాసనమ్" - ఇతి భోజనపాత్రస్థానే దర్భౌ దత్వా,

"అర్చత ప్రార్చత ప్రియమేధాసో అర్చత। అర్చన్తు పుత్రకా ఉత పురన్న ధృష్ణవర్చత। ఇదం వో అర్చనమ్" - ఇత్యక్షతైరభ్యర్చ్య,

[37] పవిత్రం కర్ణే నిధాయ, "గంధద్వారాం దురాధర్షాం నిత్యపుష్టాం కరీషిణీమ్। ఈశ్వరీగ్ం సర్వ భూతానాం తామిహోపహ్వయే శ్రియమ్" -----గోత్రస్య -----శర్మణః మమ పితుః (అథవా, ----గోత్రాయాః---నామ్న్యాః మమ మాతుః) ప్రత్యాబ్దిక శ్రాద్ధే శ్రాద్ధసంరక్షక శ్రీమహావిష్ణో అమీ వో గంధాః" - ఇతి గంధాన్ దత్వా, "సుగంధాః" - ఇతి ప్రతివచనం ప్రాప్య, పునః పవిత్రం ధృత్వా,

[38] "ఆయనే తే పరాయణే దూర్వా రోహన్తు పుష్పిణీః। హ్రదాశ్చ పుండరీకాణి సముద్రస్య గృహా ఇమే - ఇమాని వః పుష్పాణి, శ్రీతులసీదళాని సమర్పయామి"- ఇతి పుష్పాణి, తులసీదళాని చ దత్వా,

[39] "ఓం ధూరసి ధూర్వ ధూర్వన్తం ధూర్వ తం యోఽస్మాన్ ధూర్వతి తం ధూర్వయం వయం ధూర్వామస్త్వం దేవానామసి- ఉదకేనైవ సాంకల్పితో ధూపః" - ఇతి విష్ణుహస్తే ధూపప్రత్యామ్నాయం కూర్చోదకం దత్వా, "సుధూపః"- ఇతి ప్రత్యుక్తే,

---

ఇదమాసనమ్" - అని చెప్పి అతనికి ఆసనార్థం రెండు దర్భలను వేసి, మరల శుద్ధోదకము నొసగి, "ఇదం భోజనపాత్రాసనమ్"- అని అతని భోజనపాత్ర (ఆకు) క్రింద రెండు దర్భల నుంచి, "అర్చతప్రార్చత" అను మంత్రముతో అతనిపై అక్షతలు వేసి అర్చించి,

37 పవిత్రమును చెవి సందున పెట్టుకొని, "గంధద్వారాం దురాధర్షాం ------ అమీ వో గంధాః"- అని అతని చేతిలో గంధము నొసగి, "సుగంధాః" - అని అతనిచే చెప్పించుకొని, చెవిసందు పవిత్రమును తీసి మరల ధరించి,

38 "ఆయనే తే పరాయణే ---సమర్పయామి" - అని పుష్పములను, తులసీదళములను అతని దోసిటిలో నుంచి,

39 "ఓం ధూరసి ధూర్వ ధూర్వం తం --ప్రాణతృప్త్యర్థమయం వో ధూపః"- అని ధూపప్రత్యామ్నాయముగ కూర్చతో జలము నొసగి, "సుధూపః"- అని అతనిచే చెప్పించుకొని,

[40]"ఉద్దీప్యస్వ జాతవేదోఽపఘ్నన్ నిర్‌ృతిం మమ। పశూగ్ంశ్చ మహ్యమావహ జీవనం చ దిశో దిశ। అవలోకనార్థమయం వో దీపః - జ్వాలాభేదేన భగవత్సన్నిధిస్థిత మయం వో దీపః"- ఇతి విష్ణుహస్తే దీపప్రత్యామ్నాయం కూర్చోదకం దత్వా, "సుజ్యోతిః" - ఇతి ప్రతివచనం ప్రాప్య,

"యువా సువాసాః పరివీత ఆగాత్ । స ఉశ్రేయాన్ భవతి జాయమానః। తం ధీరాసః కవయ ఉన్నయన్తి స్వాధియో మనసా దేవయంతః। ఆచ్ఛాదనార్థం, ఉత్తరీ యార్థమిదం వస్త్రయుగ్మమ్"- ఇతి వస్త్రయుగ్మం, తదభావే దర్భౌ దత్వా, "కరశుద్ధ్యర్థ మిదం వలయపవిత్రమ్ "- ఇతి వలయపవిత్రం దత్వా, "శేషోపచారార్థే ఇమే తిలాః। సకలా రాధనైః స్వర్చితమ్"- [41]ఇత్యక్షతైరర్చయేత్ - "అస్త్వర్చితమ్"- ఇతి ప్రతివచనమ్.

[42]అథ గోమయాజ్యాభ్యాం చతురశ్రముపలిప్య, దర్భాన్నిధాయ, తదుపరి వామాగ్రాణి కదళీపత్రాణి (భోజనపాత్రాణి) నిధాయ, తేష్వాజ్యం (పాత్రాభిఘారం) నిస్రావ్య, తతః క్రమేణ "అన్నం చ పాయసం భక్ష్యం వ్యంజనం ఘృత సూపకాదీన్" పరివిష్య,

---

[40] "ఉద్దీప్యస్వ జాతవేదోఽపఘ్నన్ ----జ్వాలాభేదేన భగవత్సన్నిధిస్థితమిదం వో దీపః" - అని దీపప్రత్యామ్నాయముగ కూర్చోదకము నొసగి, "సుజ్యోతిః"- అని చెప్పించుకొని,

[41] "యువా సువాసాః----వస్త్రయుగ్మమ్"- అని క్రొత్తధోవతి, ఉత్తరీయములను, అవి లేకున్న రెండుదర్భల నొసగి, "కరశుద్ధ్యర్థమిదం వలయపవిత్రమ్" - అని దర్భలతో కట్టిన వలయ పవిత్రము నొసగి, "శేషోపచారార్థే ఇమే తిలాః। సకలారాధనైః స్వర్చితమ్" - అని అతనిపై శ్వేతాక్షతలను వేసి అర్చించి, "అస్త్వర్చితమ్"- అని అతనిచే చెప్పించుకొనవలెను.

[42] స్వాములను పైరీతిగా అర్చించి, వారి ముందు చేసిన స్థలశుద్ధులపై దర్భలనుంచి, వానిపై అరటియాకులను (లేకున్న మోదుగాకులను) భోక్తల ఎడమవైపునకు కొనలుండునట్లు వేసి, వానిలో నేతి నభిఘరించి, అన్నము, పాయసము, వ్యంజనములు, నేయి, పప్పు, ఇంకను మిగిలిన భగవన్నివేదితము లైన వంటకములన్నిటిని ఈ క్రమముగా ముందుగా విశ్వేదేవుల ఆకులోను, తరువాత పిత్రాదుల ఆకులోను, ఆ తర్వాత విష్ణుస్థానభోక్త ఆకులోను ఒక వంట కము తర్వాత వేఱొకటి వరు సగా వడ్డించవలెను. సూచన: పప్పు, పాయసము, నేయి - వీనిని భోక్తల ఆకులో కుడికిని, తైల పక్వములు ఎడమకును, మిగిలినవి స్థాననియమము లేకుండ గను వడ్డించి చివరకి అన్నముపైమఱల నేతి నభిఘరించవలెను.

"సూపం చ పాయసం చాజ్యం దద్యాత్ భోక్తుశ్చ దక్షిణే। తైలపక్వం తథా వామే శేషేష్వనియమం స్మృతః।"- ఇతి.

[43]ఉపవీతీ, "ఓం భూర్భువస్సువః"- ఇత్యన్నం సర్వత్ర ప్రోక్ష్య, ప్రాచీనావీతీ, "అన్న సంరక్షణార్థం రక్షోఘ్న మంత్రపఠనం కరిష్యే "- ఇతి సంకల్ప్య , "కురుష్వ " - ఇతి ప్రతి వచనం ప్రాప్య, రక్షోఘ్నమన్త్రం పఠేత్.

రక్షోఘ్న మన్త్రః

"సహ వై దేవానాం చాసురాణాఞ్చ యజ్ఞౌ ప్రతతావాస్తాం వయగ్ం స్వర్గం లోక మేష్యామో వయమేష్యామ ఇతి తేఽసురాన్ సన్నహ్యా సహైవాచరన్ బ్రహ్మచర్యేణ తపసైవ దేవాస్తేఽసురా అముహ్యగ్ంస్తే న ప్రాజానగ్ంస్తే పరాఽభవన్తే న స్వర్గం లోక మాయన్ప్రసృతేన వై యజ్ఞేన దేవాస్స్వర్గం లోకమాయన్నప్రసృతేనా సురాన్పరాఽ భావయన్ప్రసృతో హ వై యజ్ఞోపవీతినో యజ్ఞోఽప్రసృతోఽనుపవీతినో యత్కిఞ్చ బ్రాహ్మణో యజ్ఞోపవీత్యధీతే యజత ఏవ తత్తస్మాద్యజ్ఞోపవీత్యే వాధీయీత యాజ యేద్యజేత వా యజ్ఞస్య ప్రసృత్యా అజినం వాసో వా దక్షిణత ఉపవీయ దక్షిణం బాహుముద్ధర తేఽవ ధత్తే సవ్యమితి యజ్ఞోపవీతమేతదేవ విపరీతం ప్రాచీనావీతగ్ం సంవీతమ్మానుషమ్।

రక్షాగ్ంసి హవా పురోఽనువాకే తపోగ్రమతిష్ఠన్త తాన్ప్రజాపతిర్వరేణోపామన్త్ర యత తాని వరమవృణీతాదిత్యో నో యోద్ధా ఇతి తాన్ప్రజాపతిరబ్రవీద్యోధయధ్వ మితి తస్మాదుత్తిష్ఠన్తగ్ం హవా తాని రక్షాగ్ంస్యాదిత్యం యోధయన్తి యావదస్త మన్వగాత్తాని హ వా ఏతాని రక్షాగ్ంసి గాయత్ర్యాఽభిమన్త్రితేనామ్భసా శామ్యన్తి తదు హ వా ఏతే బ్రహ్మవాదినః పూర్వాభిముఖాస్సన్ధ్యాయాం గాయత్రియాఽభిమన్త్రితా

[43] తదుపరి ఉపవీతియై "ఓం భూర్భువస్సువః" - అని స్వాములందఱి ఆకులలోని అన్నాదిక మును ప్రోక్షించి, ప్రాచీనావీతియై "అన్న సంరక్షణార్థం రక్షోఘ్న మంత్రపఠనం కరిష్యే " - అని చెప్పి, "కురుష్వ " - అని స్వాములచే ననుజ్ఞాతుడై, "సహవై దేవానాం చాసురాణాం చ" అను రక్షోఘ్నమంత్రమును పఠింపవలెను.

ఆపే ఊర్ధ్వం విక్షిపన్తి తా ఏతా ఆపో వజ్రీభూత్వా తాని రక్షాగ్ంసి మన్దేహారుణేద్వీపే ప్రక్షిపన్తి యత్ప్రదక్షిణ ప్రక్రమన్తి తేన పాప్మాన మవధూన్వంత్యుద్యంత మస్తంయంత మాదిత్యమభిధ్యాయన్కుర్వన్ బ్రాహ్మణోవిద్వాన్త్సకలం భద్రమశ్నుతేఽసావాదిత్యో బ్రహ్మేతి బ్రహ్మైవ సన్బ్రహ్మాప్యేతి య ఏవం వేద॥

[44]తతః భోక్తారః అబ్రహ్మన్నిత్యాది అనువాకచతుష్టయం బ్రూయుః -

"అబ్రహ్మన్ బ్రాహ్మణో బ్రహ్మవర్చసీ జాయతాం అస్మిన్ రాష్ట్రే రాజన్య ఇషవ్య శ్శూరో మహారథో జాయతాం దోగ్ధ్రీ ధేనుర్వోఢాఽనడ్వానాశుస్సప్తిః పురంధిర్యోషా జిష్ణూ రథేష్ఠా స్సభేయో యువాస్య యజమానస్య వీరో జాయతాం నికామే నికామే నః పర్జన్యో వర్షతు ఫలిన్యో న ఓషధయః పచ్యన్తాం యోగక్షేమో నః కల్పతామ్।

కిగ్ంస్విదాసీత్పూర్వచిత్తిః। కిగ్ంస్విదాసీద్బృహద్వయః। కిగ్ంస్విదాసీత్పిశఙ్గిలా। కిగ్ం స్విదాసీత్పిలిప్పిలా। ద్యౌరాసీత్పూర్వచిత్తిరశ్వ ఆసీద్బృహద్వయః। రాత్రిరాసీత్పిశఙ్గిలా। విరాసీత్పిలిప్పిలా। కస్విదేకాకీ చరతి। క ఉస్విజ్జాయతే పునః। కిగ్ంస్విద్ధిమస్య భేషజమ్। కిగ్ం స్విదావపనం మహత్। సూర్య ఏకాకీ చరతి। చన్ద్రమా జాయతే పునః। అగ్నిర్హిమస్య భేషజమ్। భూమిరావపనమ్మహత్। పృచ్ఛామి త్వా పరమన్తమ్పృథివ్యాః। పృచ్ఛామి త్వా భువనస్య నాభిమ్। పృచ్ఛామి త్వా వృష్ణో అశ్వస్య రేతః। పృచ్ఛామి వాచః పరమం వ్యోమ। వేదిమాహుః పరమన్తమ్పృథివ్యా యజ్ఞమాహుర్భువనస్య నాభిమ్। సోమమాహు ర్వృష్ణో అశ్వస్య రేతో బ్రహ్మైవ వాచః పరమం వ్యోమ।

నమస్సహమానాయ నివ్యాధిన అవ్యాధినీనాం పతయే నమో నమః కకుభాయ నిషంగిణే స్తేనానాం పతయే నమో నమో నిషంగిణ ఇషుధిమతే తస్కరాణాం పతయే నమో నమో వంచతే పరివంచతే స్తాయూనాం పతయే నమో నమో నిచేరవే పరిచరా

---

[44] కర్త రక్షోఘ్నమంత్రమును పఠించిన పిదప స్వాములు "అబ్రహ్మన్", 'కిగ్ం స్విదాసీత్", "నమస్సహమానాయ", "నమో దున్దుభ్యాయ"- అను నాల్గు అనువాకములను చదువవలెను.

యారణ్యానాం పతయే నమో నమస్సృకావిభ్యో జిఘాగ్ంసద్భ్యో ముష్ణతాం పతయే నమో నమోఽసిమద్భ్యో నక్తం చరద్భ్యః ప్రకృన్తానాం పతయే నమో నమ ఉష్ణీషిణే గిరిచరాయ కులుఞ్చానాం పతయే నమో నమః।

నమ ఇషుమద్భ్యో ధన్వావిభ్యశ్చ వో నమో నమ ఆతన్వానేభ్యః ప్రతి దధానేభ్యశ్చ వో నమో నమ ఆయచ్ఛద్భ్యో విసృజద్భ్యశ్చ వో నమో నమోఽస్యద్భ్యో విధ్యద్భ్యశ్చ వో నమో నమ ఆసీనేభ్యశ్శయానేభ్యశ్చ వో నమో నమ స్స్వపద్భ్యో జాగ్రద్భ్యశ్చ వో నమో నమస్తిష్ఠద్భ్యో ధావద్భ్యశ్చ వో నమో నమ స్సభాభ్య స్సభాపతిభ్యశ్చ వో నమో నమో అశ్వేభ్యోఽశ్వపతిభ్యశ్చ వో నమః।

నమో దున్దుభ్యాయ చాహనన్యాయ చ నమో ధృష్ణవే చ ప్రమృశాయ చ నమో దూతాయ చ ప్రహితాయ చ నమో నిషఙ్గిణే చేషుధిమతే చ నమస్తీక్ష్ణేషవే చాయుధినే చ నమస్స్వాయుధాయ చ సుధన్వనే చ నమస్స్రుత్యాయ చ పథ్యాయ చ నమః కాట్యాయ చ నీప్యాయ చ నమస్సూద్యాయ చ సరస్యాయ చ నమో నాద్యాయ చ వైశన్తాయ చ నమః కూప్యాయ చావట్యాయ చ నమో వర్ష్యాయ చావర్ష్యాయ చ నమో మేఘ్యాయ చ విద్యుత్యాయ చ నమ ఈధ్రియాయ చాతప్యాయ చ నమో వాత్యాయ చ రేష్మియాయ చ నమో వాస్తవ్యాయ చ వాస్తుపాయ చ।

అన్నాభిమర్శనమ్

తదనన్తరం అన్నపరిషేచనాదికం కుర్యాత్ - తత్ప్రకారః:

విశ్వేదేవానాం పురతః:[45] కర్తా ఉపవీతీ, దక్షిణం జాన్వాచ్య, "ఓం భూర్భువస్సువః తత్సవితుర్వరేణ్యం। భర్గో దేవస్య ధీమహి।ధియో యో నః ప్రచోదయాత్।" - ఇత్యన్నం ప్రోక్ష్య, "దేవసవితః ప్రసువ" - ఇతి ప్రదక్షిణం పరిషిచ్య, హస్తే శుద్ధోదకం ప్రదాయ,

---

[45] తరువాత క్రమముగా విశ్వేదేవులతో మొదలిడి విష్ణువుపర్యంతము భోజనపాత్రలలో నిడిన అన్నాదికమును పరిషేచనము చేయవలెను. దీనికై ముందుగా కర్త ఉపవీతియై, విశ్వేదేవుల ముందు కుడిమోకాలిని వెన్కకు మడిచి, ఎడమపాదమును భూమిపై మోపి కూర్చుండి, "ఓం

[46] "పృథివీ తే పాత్రం ద్యౌరపిధానం బ్రహ్మణస్త్వా ముఖే జుహోమి బ్రాహ్మణానాం త్వా ప్రాణాపానయోర్జుహోమ్యక్షితమసి మైషాం క్షేష్ఠా అముత్రాముష్మిన్ లోకే। ఇదం విష్ణుర్విచక్రమే త్రేధా నిదధే పదమ్।" - ఇతి సవ్యేన పాత్రమాలభ్య, దక్షిణేన బ్రాహ్మణహస్తం గృహీత్వా అన్నం సర్వం స్పర్శయిత్వా, "ఇదం విష్ణుర్విచక్రమే త్రేధా నిదధే పదమ్। సమూఢమస్య పాగ్ంసురే। స్వాహా విష్ణో హవ్యం రక్షస్వ।"- ఇత్యన్నే ఆజ్యసహితద్విజాఙ్గుష్ఠ నఖప్రదేశం ప్రవేశ్య, ద్విజవామాఙ్గుష్ఠతర్జనీమధ్యమాభిః పాత్రం స్పర్శయిత్వా,

[47] "-----గోత్రస్య -----శర్మణః మమ పితుః (అథవా, -----గోత్రాయాః -----నామ్న్యాః మమ మాతుః) ప్రత్యాబ్దికశ్రాద్ధే పురూరవార్ద్రవసంజ్ఞక విశ్వేదేవా దేవతాః ఏతద్వో హవ్యం సవ్యంజనం సపరికరం చ బ్రాహ్మణస్త్వాహవనీయార్థే తత్సర్వం గయేయం భూర్గదాధరో భోక్తా, హవ్యం చ బ్రహ్మ, అహం చ బ్రహ్మ, భోక్తా చ బ్రహ్మ, స్వర్ణమయం పాత్రం, అక్షయవటచ్ఛాయేయం పురూరవార్ద్రవసంజ్ఞక విశ్వేభ్యో దేవేభ్య ఇదమిదమిదం హవ్యమమృతస్వరూపం ఆతృప్తేర్దత్తం దాస్యమానం చ స్వాహా। హవ్యం నమః। నమమ।" - ఇత్యుక్త్వా భోక్తృహస్తం విసృజ్య,

---

భూర్భువస్సువః। -- ధియో యోనః ప్రచోదయాత్।" - అని గాయత్రితో అన్నమును కూర్చ జలముతో ప్రోక్షించి, "దేవసవితః ప్రసువ" - అని అన్నమును కూర్చజల ముతో ప్రదక్షిణముగా పరిషేచనము చేసి, విశ్వేదేవులచేతిలో కూర్చతో శుద్ధోదకము నొసగి,

[46] "పృథివీ తే పాత్రం --- అముత్రాముష్మిన్ లోకే।"- అని చెప్పుచు కర్తతన ఎడమచేతి తర్జనీ మధ్యమాంగుష్ఠములతో విశ్వేదేవుల భోజనపాత్రాగ్రమును (ఆకును) పట్టుకొని, విశ్వేదేవుల బోర్లించిన కుడిచేతి నాలుగు వ్రేళ్లను తన కుడిచేత పట్టుకొని, వారి అంగుష్ఠమును నేతిలో నద్ది, వారి చేతిని వడ్డించిన పదార్థముల చుట్టునూ ప్రదక్షిణముగా త్రిప్పి, "ఇదం విష్ణుర్విచక్రమే ---- సమూఢమస్య పాగ్ంసురే।"- అని చెప్పుచు వారి ఆజ్యసహితాఙ్గుష్ఠమును అన్నములో ప్రవేశ పెట్టి, వారి ఎడమచేతి అంగుష్ఠతర్జనులతో భోజనపాత్రాగ్రమును పట్టించి,

[47] వారి చేతిని తనచేతిలో నట్లే పట్టుకొని "---గోత్రస్య --- స్వాహా। హవ్యం నమః। నమమ।"- వఱకు చెప్పి, వారి చేతిని విడిచి పెట్టి, "గయాయామక్షయవటచ్ఛాయాం------విశ్వేభ్యో దేవేభ్య ఇదం నమమ "- వఱకు చెప్పి దేవతీర్థముతో తులసీదళముతో గూడిన శ్వేతాక్షతోదకమును దర్భలతో సహ వారి భుక్తిపాత్రమూలమున విడువవలెను.

"గయాయామక్షయవటచ్ఛాయాయాం శ్రీరంగక్షేత్రే ప్రణవాకారవిమాన చ్ఛాయాయాం శ్రీరంగనాయకీసమేత శ్రీరంగనాథస్వామిసన్నిధౌ శ్రీవిష్ణుపాదే దత్తమ్। విశ్వేభ్యో దేవేభ్య ఇదం నమమ।" - ఇతి తులసీదళమిశ్రితయవోదకం దర్భైస్సహ పాత్ర మూలే దేవతీర్థేన దద్యాత్.

పిత్రాదీనాం పురతః- [48] తతః కర్తా ప్రాచీనావీతీ, సవ్యం జాన్వాచ్య, త్రిభిః దర్భైః దక్షిణ హస్తేన అన్నాదికం స్పృష్ట్వా, ఇతరహస్తేన పాత్రం స్పృశన్ -

"ఏష తే పితు (మాతు) స్తత మధుమాగ్ం ఊర్మిస్సరస్వాన్యావానగ్నిశ్చ పృథివీ చ తావత్యస్య మాత్రా తావతీం త ఏతాం మాత్రాం దదామి యథాఽగ్ని రక్షితోఽనుప దస్త ఏవం మహ్యం పిత్రేఽక్షితోఽనుపదస్త (మాత్రేఽక్షితోఽనుపదస్త) స్వధా భవతాం త్వగ్గ్ం స్వధాం తైస్సహోపజీవర్చస్తే మహిమా। ఏష తే పితామహ (పితామహి) మధు మాగ్ం ఊర్మిస్సరస్వాన్ యావాన్ వాయుశ్చాన్తరిక్షం చ తావత్యస్య మాత్రా తావతీం త ఏతాం మాత్రాం దదామి యథా వాయు రక్షితోఽనుపదస్త ఏవం మహ్యం పితామహా య్యాక్షితోఽనుపదస్త (పితామహ్యాక్షితోఽనుపదస్త) స్వధా భవతాం త్వగ్గ్ం స్వధాం తైస్సహోపజీవ సామాని తే మహిమా। ఏష తే ప్రపితామహ (ప్రపితామహి) మధు మాగ్ం ఊర్మిస్సరస్వాన్ యావానాదిత్యశ్చ ద్యౌశ్చ తావత్యస్య మాత్రా తావతీం త ఏతాం మాత్రాం దదామి యథాఽదిత్యోఽక్షితోఽనుప దస్త ఏవం మహ్యం ప్రపితా మహాయ్యాక్షితోఽనుపదస్త (ప్రపితామహ్యాక్షితోఽనుపదస్త) స్వధా భవ తాం త్వగ్గ్ం స్వధాం తైస్సహోపజీవ యజూగ్ంషి తే మహిమా।" - ఇతి సర్వమన్నాదికమభిమృశ్య, శాకపాకాదీన్ ప్రోక్ష్య, తిలాన్ ప్రకీర్య,

---

[48] కర్తప్రాచీనావీతియై, పితృస్థాననిమంత్రితవిప్రుని ముందు ఎడమమోకాలును వెన్కకు మడచి కుడిపాదమును భూమిపై మోపి కూర్చుండి , ఎడమచేత పితరుల భోజనపాత్రాగ్ర మును పట్టు కొని, కుడిచేత 3 దర్భలను గ్రహించి వానితో భుక్తిపాత్రలోని అన్నమును, శాకపాకములను తాకుచు "ఏష తే మధుమాగ్ " అను మంత్రమును జపించి తిలలను వేయవలెను. (సూచన: సంకల్ప శ్రాద్ధములో ఈ మంత్రజపమును అందఱును పాటించుట లేదు).

[49] *"ఓం భూర్భువస్సువః। తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి। ధియో యో నః ప్రచోదయాత్।"* - ఇత్యన్నం ప్రోక్ష్య, *"దేవసవితః అప్రసువ"*- ఇత్యన్నమప్రదక్షిణం పరిషిచ్య, హస్తే శుద్ధోదకం ప్రదాయ,

[50] *"పృథివీ తే పాత్రం ద్యౌరపిధానం బ్రహ్మణస్త్వా ముఖే జుహోమి బ్రాహ్మణానాం త్వా ప్రాణాపానయోర్జుహోమ్యక్షితమసి మైషాం క్షేష్ఠా అముత్రాముష్మిన్ లోకే।"* - ఇతి సవ్యేన పాత్రమాలభ్య, దక్షిణేన బ్రాహ్మణహస్తం గృహీత్వా అన్నం సర్వం స్పర్శయిత్వా, *"ఇదం విష్ణుర్విచక్రమే త్రేధా నిదధే పదమ్। సమూఢమస్య పాగ్ం సురే। స్వధా విష్ణో కవ్యం రక్షస్వ।"*- ఇత్యాజ్యసహితద్విజాఙ్గుష్ఠనఖప్రదేశమన్నే ప్రవేశ్య, ద్విజవామాఙ్గుష్ఠ తర్జనీ మధ్యమాభిః పాత్రం స్పర్శయిత్వా,

[51] *"-----గోత్రస్య----శర్మణః మమ పితుః ప్రత్యాబ్దికశ్రాద్ధే వసురుద్రాదిత్య స్వరూప అస్మత్పితృపితామహప్రపితామహాః దేవతాః (అథవా,----గోత్రాయాః---నామ్న్యాః మమ మాతుః ప్రత్యాబ్దికశ్రాద్ధే వసురుద్రాదిత్యస్వరూప అస్మన్మాతృపితా మహిప్రపితామహ్యాః దేవతాః), ఏతద్వో కవ్యం సవ్యంజనం సపరికరం చ బ్రాహ్మణ స్త్వావహనీయార్థే తత్సర్వం గయేయం భూర్గదాధరో భోక్తా, కవ్యం చ బ్రహ్మ, అహం*

---

[49] *"ఓం భూర్భువస్సువః। తత్సవితు ర్వరేణ్యం। భర్గో దేవస్య ధీమహి। ధియో యోనః ప్రచోద యాత్।"* - అని అన్నమును ప్రోక్షించి, *"దేవ సవితః అప్రసువ"*- అని అన్నమును అప్రదక్షిణ ముగా పరిషేచనము చేసి, పిత్రాదుల హస్తమందు కూర్చతో శుద్ధోదకము నొసగి,

[50] తర్వాత కర్త తన ఎడమచేత ద్విజుని భోజనపాత్రాగ్రమును (ఆకుకొనను) పట్టుకొని, అతని బోర్లించిన కుడిచేతి నాలుగు వ్రేళ్లను తన కుడిచేత పట్టుకొని, అతని అంగుష్ఠమును నేతిలో నద్ది, *"పృథివీ తే పాత్రం---అముత్రాముష్మిన్ లోకే"*- అనుచు అతని చేతిని అన్నాదులపై త్రిప్పి, *"ఇదం విష్ణుర్విచక్రమే --- సమూఢమస్య పాగ్ంసురే।"*- అని చెప్పుచు అతని ఆజ్యసహితాఙ్గు ష్ఠము నన్నములో ప్రవేశపెట్టి,

[51] ఆ చేతి నట్లే పట్టుకొని, *"---గోత్రస్య ---శర్మణః----స్వధా కవ్యం నమః। నమమ।"*- వఱకు చెప్పి ఆ చేతిని విడిచిపెట్టి, *"గయాయామక్షయవటచ్ఛాయాయాం --- శ్రీ శ్రీనివాసస్వామి సన్నిధౌ విష్ణుపాదే దత్తమ్। పితుః --- ఇదం నమమ"* - అని చెప్పి దర్భలు, తులసీదళములతో గూడిన తిలోదకమును భోజనపాత్రమూలమున పితృతీర్థముతో విడువవలెను.

చ బ్రహ్మ, భోక్తా చ బ్రహ్మ, రజతమయం పాత్రం, అక్షయవటచ్ఛాయేయం వసురుద్రాదిత్యస్వరూప అస్మత్పితృపితామహప్రపితామహేభ్యః (అథవా, అస్మన్మాతృపితామహీప్రపితామహీభ్యః) ఇదమిదమిదం కవ్యమమృతస్వరూపం ఆతృప్తేర్దత్తం దాస్యమానం చ స్వధా। కవ్యం నమః। నమమ।" - ఇత్యుక్త్వా భోక్తృహస్తం విసృజ్య, "గయాయామక్షయవటచ్ఛాయాయాం ఆదివరాహక్షేత్రే ఆనందనిలయవిమానచ్ఛాయాయాం శ్రీఅల(ర్)మేల్మఙ్గాసమేత శ్రీనివాసస్వామిసన్నిధౌ శ్రీవిష్ణుపాదే దత్తమ్ - పితృపితామహప్రపితామహేభ్యః (అథవా, మాతృపితామహీప్రపితామహీభ్యః) ఇదం నమమ" - ఇతి సపవిత్రతులసీదళోదకం పాత్రమూలే పితృతీర్థేన దద్యాత్.

విష్ణోః పురతః - [52]తతః కర్తా ఉపవీతీ, దక్షిణం జాన్వాచ్య, "ఓం భూర్భువస్సువః। తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి। ధియో యో నః ప్రచోదయాత్।" - ఇత్యన్నం ప్రోక్ష్య, "దేవసవితః ప్రసువ" - ఇత్యన్నం ప్రదక్షిణం పరిషిచ్య, హస్తే శుద్ధోదకం ప్రదాయ,

